

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
12 పేజీలు సోమవారం 04 డిసెంబర్ 2023 | www.navatelangana.com

సత్తా చాటిన హస్తం

గెలుపొందిన అభ్యర్థులు వీరే..



- ఉమ్మడి జిల్లా హస్తగతం
- పూర్వ వైభవంతో కాంగ్రెస్ జోష్
- చతికిల పడ్డ 'కారు'
- 11 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు..
- సూర్యాపేటలో మంత్రి జగదీశ్ రెడ్డి విజయం
- పోటీ ఇవ్వని 'కమలం'



తెలంగాణ సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా హస్తగతమైంది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది పూర్వ వైభవాన్ని మళ్లీ తెచ్చుకుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాల్లో 11 స్థానాలు కైవసం చేసుకుని పట్టు నిలుపుకుంది. గెలిచిన అన్ని స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది.

నవతెలంగాణ- మిర్యాలగూడ

తెలంగాణ సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమైన నాటి నుండి మొదటి రౌండ్ నుంచి చివరి రౌండు వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ముందంజలో ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ దూకుడుకు కారు అడ్డుపడలేకపోయింది. చివరికి మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేట నుంచి గెలుపొంది పార్టీ పరువును నిలబెట్టారు. మిగిలిన నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, మునుగోడు, దేవరకొండ, నకిరేకల్, కోదాడ, హుజూర్నగర్, భువనగిరి, ఆలేరులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. ఇందులో నల్గొండ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుమారు 54 వేల అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. అదేవిధంగా మిర్యాలగూడ నాగార్జునసాగర్ హుజూర్‌నగర్, మునుగోడు నియోజకవర్గాల్లో 40 వేల పై చిలుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారీ మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ జోష్‌ను కారు అడ్డుకోలేకపోయింది. జిల్లాలో ▸ మిగతా 5లో...

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

12లో...





4రోజుల హైడ్రామాకు తెర

- సాగర్ డ్యాంపై భారీకేడ్ల తొలగింపు
- కేంద్ర బలగాల ఆధీనంలో సాగర్ డ్యామ్
- కేంద్రం జోక్యంతో సద్దుమణిగిన వివాదం
- 13వ గేట్ వద్ద ఆంధ్ర పోలీసులు ఏర్పాటు చేసిన కంచె తొలగింపు
- తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలు పరస్పర అంగీకారంతోనే సమస్యకు తెర
- కుడికాల్వకు నీటి నిలిపివేత

▸ వివరాలు మెయిన్‌లో..

ప్రజలు మార్పు కోరుకున్నారు

- పొత్తు లేకపోవడం వల్ల నష్టం
- విలేకర్ల సమావేశంలో జూలకంటి

▸ వివరాలు మెయిన్‌లో..



2
నవతెలంగాణ
నల్లగొండ
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com



పార్టీలకతీతంగా ప్రజలను కలుపుకొని పోవాలి

పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో తనతో పాటూ పోటీలో ఉన్న మరో ఇద్దరు నాయకుల డబ్బులతో తాను ఢీకొట్టలేకపోయానని, ఈ సారి గెలిచిన నాయకుడైన నల్లగొండ నియోజకవర్గ ప్రజలను పార్టీలకు అతీతంగా కలుపుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. తాజా ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో అధికార పార్టీ నాయకుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్యకర్తలను, నాయకులను అభివృద్ధి పేరుతో దోచుకుని తిన్నాడు. ఇప్పుడు గెలిచిన నాయకుడైన ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి. నేను నియోజకవర్గ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తా నల్లగొండలో బహుజన వాదాన్ని మరింత ముందు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓడిపోయినందుకు నిరాశ చెందడం లేదు. ప్రజల దీవెనలు నాకు ఉన్నాయి. నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా.

దేవరకొండలో బీఆర్ఎస్‌కు బీటలు..!

నవతెలంగాణ-దేవరకొండ

అందరూ ఆసక్తిగా ఎదురుచూసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో దేవరకొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బీటలు పడింది. రాష్ట్రంలో అందరికన్నా ముందుగా కేసిఆర్ ఎన్నికలకు సిద్ధమై సిట్టింగ్ స్థానాలకె టికెట్లు కేటాయించారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నియోజకవర్గంలో ప్రచారంలో ముందున్నప్పటికీ ఓట్లు వేయించుకోవడంలో వెనుకబడిపోయాడు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడంలో ఆలస్యం కావడం, ప్రచారంలో వెనుకబడిపోయినప్పటికీ రాత్రి, పగలు అనకుండా నియోజకవర్గంలోని 7 మండలాల్లోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన మ్యానిఫెస్టో 6 గ్యారెంటీలను ప్రచారం చేస్తూ, నియోజకవర్గ ప్రజలను ఆకర్షించడంలో ముందున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రవీంద్ర కుమార్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ అన్ని మండలాలలో కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ 5 వేలకు పైగా మెజార్టీ సాధించారు. 2014లో గెలుపొందిన రవీంద్ర కుమార్ 2016లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు .2018 లో జరిగిన ముందస్తు ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ పై 38,848 అత్యధిక మెజార్టీతో గెలు పొందడం అప్పట్లో విశేషం. రవీంద్ర కుమార్ 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేయడం, నియోజకవర్గంలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడం విఫలమయ్యారని మైనస్ కూడా ఉంది. సిపిఐ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉద్యమాలు, పోరాటాలు చేసిన రవీంద్ర కుమార్ అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉండి ఎందుకు చేయలేదని ప్రశ్న వినపడింది. 2014లో సిపిఐ నుండి గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుండి నియోజకవర్గంలో సిపిఐ ఆయన ఓటమి కోసం ఎదురుచూసింది. దీనిలో భాగమే సిపిఐ ,కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చింది. కెసిఆర్ దేవరకొండ అసెంబ్లీ స్థానానికి సిపిఐ కి కేటాయించింది. అనంతరం వచ్చిన స్థానిక



ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి నియోజకవర్గంలో ఉపయోగపడుతున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆయన సూచించిన అభ్యర్థిని తిరస్కరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులను అవమాన పరచడం, అసహ్యించుకోవడం, ఆస్తులు సంపాదించుకున్నాడని, భూ కబ్జాలు చేశాడని, చెడ్డ పేరు ఆయనకు వచ్చింది, రవీంద్ర కుమార్ కు అధికార అహంకారం పెరిగిందని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు ఆరోపణలు చేస్తూ పార్టీ నుండి బయటికి వెళ్లిపోయారు. ఆయనపై పార్టీ అధిష్టాననికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇవన్నీ ఆయనకు ఓటమి కి దారి తీశాయని మాటలు వినపడుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ 2009 ఎన్నికలలో మొదటిసారిగా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్ఎస్ యు ఐ కార్యకర్తగా పనిచేస్తూ జెడ్పిటిసి, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేశారు. 2014 ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ పొత్తులో భాగంగా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి చందంపేట జడ్పిటిసి గా గెలుపొంది బి ఆర్ఎస్ పార్టీలో లో చేరి జిల్లా పరిషత్ చైర్మన్ అయ్యారు. ఒకే నియోజకవర్గంలో సమవుజ్జి నాయకులు కావడంతో రవీంద్ర కుమార్ బాలు నాయక్ కుల మధ్య వర్గ విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. దీంతో బాలునాయక్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. 2018 ముందస్తు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి రవీంద్ర కుమార్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఓటమిపాలైనప్పటికీ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల వెన్నంటుండి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం, కార్యకర్తలకు ధైర్యం చేస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. కష్ట నష్టాలు ఓరుస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నియోజకవర్గ ప్రజల వెంట ఉండడం, బి ఆర్ఎస్ ప్రభుత్వం ,స్థానిక ఎమ్మెల్యే పై వ్యతిరేకత, తెలంగాణ ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం రవీంద్ర కుమార్ ఓటమికి దారులు తీశాయి.

ఎన్నికల్లో గెలుపోటములు సహజం

ప్రజల తీర్పును గౌరవిస్తా

బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవిస్తానని బీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఎన్నికల ఫలితాల్లో తన ఓటమి నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఓటు ద్వారా 2018 లో ఇచ్చిన అవకాశానికి రూ.1,350 కోట్లతో నల్లగొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. వాటిలో కొన్ని పనులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. పనులు మధ్యలో ఆగిపోకుండా ప్రస్తుతం గెలుపొందిన ఎమ్మెల్యే పూర్తి చేస్తే బాగుంటుందన్నారు. ఏది ఏమైనా నల్లగొండ ప్రజలు, నియోజకవర్గ ప్రజలను విడవకుండా ఇక్కడే ఉండి వారి బాగోగులు చూసుకుంటానన్నారు. 2014 ఎన్నికల్లో తాను ఓడినా ఎక్కడికి పారిపోలేదన్నారు. మరోసారి గెలిచి నల్లగొండని అభివృద్ధి పథంలో



ముందుకు తీసుకుపోతానన్నారు. నల్లగొండ ఏ విధమైన అరాచకాలకు, అక్రమాలకు నిలయంగా మారబోతుందో భవిష్యత్తులో ప్రజలే చూస్తారన్నారు. ప్రజలిచ్చిన తీర్పును శిరసా వహిస్తూ గౌరవిస్తూ ముందుకు వెళతానన్నారు.



నియంత పరిపాలనకు స్వస్తి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజలు నియంత పరిపాలనకు స్వస్తి చెప్పారని, తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పారని కాంగ్రెస్ నాయకులు రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఉప్పు శ్రీశైలం అన్నారు. ఆదివారం దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపొందిన అనంతరం కురుమేడు గేటు పైన విజయోత్స ర్యాలీని నిర్వహించారు. అనంతరం బాణ సంచాకాలజి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి యొక్క కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. చింతపల్లి మండలంలోని కురుమేడు, మాల్, తక్కలపల్లి సాకలిసేపల్లి,ఉమాపురం, గోడకొండ్ల, చింతపల్లి, తీదేడు వెంకటంపేట, వింజమూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఘనంగా విజయోత్సవాలు చేసే వానసంచా పేల్చి, స్వీట్లు పంచుకున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తునసంబరాలు చేసుకున్నారు.

జయవీర్ విజయం పట్ల జానారెడ్డి హర్షం

నవతెలంగాణ-పెద్దవూర



మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తన కుమారుడు జయవీర్ రెడ్డి విజయాన్ని ఆస్వాదిస్తూ సన్నిహితులతో పంచుకున్నారు. గత ఉప ఎన్నికలలో పొందిన ఓటమికి బదులుగా తన కుమారుడి విజయాన్ని పొంది తనకు కానుకగా ఇచ్చారని గర్వపడుతున్నాడు. తనను పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కుటుంబం తనపై ఒత్తిడి తెచ్చినా ఈసారి పోటీ చేయదలుచుకోలేదు. తన కుమారుడు పోటీ చేస్తానని చెప్పగా అందుకు సమర్థించి రాజకీయాల్లో వచ్చే పరిణామాలను ముందుగానే వివరించి రంగంలోకి దిగామని ఆశీర్వదించినట్లు జానారెడ్డి ఆయన నివాసంలో తన స్నేహితులతో మాట్లాడారు. ఈ సారి నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా జయవీర్ రెడ్డి సంక్షేమ అభివృద్ధికి సహకరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు విజయోత్సవంలో పాల్గొంటు ఉత్సవాలు చేసుకొనున్నారని చరవానిలో మాట్లాడుతున్నారు.

చిట్యాలలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలవడంతో చిట్యాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉత్సాహంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. స్వీట్లు పంపిణీ చేసుకుని, బాణాసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేముల వీరేశం సహకారంతో, చిట్యాల మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, మారగోని అంజనేయులు, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, కోమటిరెడ్డి రాంరెడ్డి, జిట్టా చంద్రకాంత్, సాగర్ల గోవర్ధన్, కుక్కల మోహన్, బోడ స్వామి, పోకల యేసు రత్నం, ఎస్.కె ఇబ్రహీం, కుక్కల దిలీప్, ఎండి మోబిన్, జిట్టా రమేష్, తదితరులు పాల్గొన్నారు.



చండూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 40,138 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల ఆదివారం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. బాణాసంచా కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రజాస్వామ్యాన్ని విస్మరించి పాలించిన బిఆర్ఎస్‌పై ప్రజలలో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని అన్నారు. మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమని, నమ్మకంతో రాజగోపాల్ రెడ్డి కి పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. పది సంవత్సరాలుగా కెసిఆర్ నియంతృత పాలనను అంతం చేసేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన కృషికి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో తమకు కీలక పదవి దక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన నియోజవర్గంలోని ప్రజలకు కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కలిమికొండ జనార్దన్, పున్న ధర్మేందర్, ఇరిగి వెంకటేశం, బిమనపల్లి శేఖర్, బూతరాజు వేణు, శ్రీకాంత్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, సీపీఐ పార్టీ శ్రేణులు ఆదివారం అటు రాష్ట్రంలోను ఇటు మునుగోడులోను కాంగ్రెస్ పార్టీ భారీ విజయం నమోదు చేయడంతో టపాసులు కాల్చి భారీగా ర్యాలీ తీసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

నవతెలంగాణ-తుంగతుర్తి

మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4070 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థికి 7517 మెజార్టీ 3447. రెండో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4,838 కాంగ్రెస్ అభ్యర్థికి 7814 మెజార్టీ 2976. మూడవ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 3885 కాంగ్రెస్ అభ్యర్థికి 7111 మెజార్టీ 3226. నాలుగో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4223 కాంగ్రెస్ అభ్యర్థికి 7240 మెజార్టీ 3017. ఐదో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4,146 కాంగ్రెస్ అభ్యర్థికి 6671 మెజార్టీ 2525. ఆరవ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4227 కాంగ్రెస్ అభ్యర్థికి 6581 మెజార్టీ 2354. ఏడవ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4517 కాంగ్రెస్ అభ్యర్థికి 7081 మెజార్టీ 2564. ఎనిమిదవ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4465 కాంగ్రెస్ అభ్యర్థికి 6851 మెజార్టీ 2386. 9 వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 5263 కాంగ్రెస్ అభ్యర్థికి 7534 మెజార్టీ 2271. పదో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 3803 కాంగ్రెస్ అభ్యర్థికి 6801 మెజార్టీ 2998. 11వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4,573 కాంగ్రెస్ అభ్యర్థికి 6896 మెజార్టీ 2323. 12 వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4670 కాంగ్రెస్ అభ్యర్థికి 6668 మెజార్టీ 1998. 13వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 3676 కాంగ్రెస్ అభ్యర్థికి 6629 మెజార్టీ 2953. 14 రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 3776 కాంగ్రెస్ అభ్యర్థికి 6832 మెజార్టీ 3056. 15వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి 4180 కాంగ్రెస్ అభ్యర్థికి 7588 మెజార్టీ 3408. 16వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 3980 కాంగ్రెస్ అభ్యర్థికి 7433 మెజార్టీ 3453. 17 వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4494 కాంగ్రెస్ అభ్యర్థికి 6868 మెజార్టీ 2374. 18వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 4667 కాంగ్రెస్ అభ్యర్థి 7321 మెజార్టీ 2654. 19 రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి 605 కాంగ్రెస్ అభ్యర్థికి 875. మొత్తం పోస్టల్ బ్యాలెట్లు 1741లో బీఆర్ఎస్ అభ్యర్థికి 383 కాంగ్రెస్ అభ్యర్థికి 1224. మొత్తం మెజార్టీ 51,094 వచ్చింది.

మందులసామేల్ గెలుపు పట్ల సంబురాలు

నవతెలంగాణ-మద్దిరాల

రాష్ట్రంలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లు గెలవడంతో పాటు తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేల్ సుమారు 51,000 ఓట్ల పై చిలుకు మెజార్టీ సాధించడంతో ఆదివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోనూ కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, వివిధ గ్రామాల అధ్యక్షులు దగ్గుల మల్లయ్య, శ్యామ్‌రెడ్డి, నాయకులు పచ్చిపాల వెంకన్న, ఎ.అశోక్‌రెడ్డి, చలం, కృష్ణయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ విజయం సాధించడంతో ఆ పార్టీ కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.ఆదివారం జరిగిన కౌంటింగ్ ఫలితాలలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ పై కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు అఖండ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో తిరుమలగిరిలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచాలు పేల్చాయి. 51 వేల 482 ఓట్ల ఆధిక్యంతో గెలవడంతోనే సంబురాలు మొదలయ్యాయి.తిరుమలగిరి పట్టణంలోని ప్రధాన రహదారులలో కార్యకర్తలు బాణసంచాలు కాల్చారు.దశాబ్దాల తర్వాత తుంగతుర్తికి కాంగ్రెస్ ప్రాతినిధ్యం దక్కడంతో కార్యకర్తల్లో ఆనందానికి అవధులు లేవు.ప్రధాన రహదారులలో కాంగ్రెస్ విజయోత్సవర్యాలీ సంబురాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా నాయకులు పలువురునాయకులు మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి జరిగిన


మద్దిరాలలో..


నూతనకల్‌లో..


తిరుమలగిరిలో...

యుద్ధంలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో స్వచ్ఛందంగా ధర్మం వైపు నిలబడ్డారన్నారు.తుంగతుర్తిలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం కలిగిందన్నారు.పదేండ్ల అవినీతి పాలనకు ప్రజలు అంతం పలికారన్నారు.ఉద్యోగస్తులు విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ ఏకమై మందుల సామేల్‌ను గెలిపించుటకు ప్రజాబలాన్ని చూపించారన్నారు.మనీకి, మార్పుకు ప్రజలే తీర్పు చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేశ్, దుంపల కృష్ణారెడ్డి, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, యుగేందర్, ఎల్సోజు నవీన్, కొండల్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, హీరూ నాయక్,కందుకూరి రోశయ్య,గాదరబోయిన లింగయ్య, హఫీజ్, షారాజ్ పాల్గొన్నారు.

నూతనకల్: ఈనెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఆదివారం ఫలితాలను వెల్లడించగా అటు రాష్ట్రంలోనూ,ఇటు తుంగతుర్తి నియోజకవర్గంలోను ఓటర్లు కాంగ్రెస్ కు ఘనవిజయం పలకడం పట్ల ఆ పార్టీ మండలఅధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనకు,నియంత పాలనకు స్వస్తి చెప్పాలని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు.ప్రజలు మార్పు కోరుకున్నారని తెలిపారు.ప్రత్యేకించి తుంగతుర్తి నియోజకవర్గ గడ్డమీద మందుల సామేల్‌కు టికెట్ కేటాయించినప్పుడే గెలుపొందాడన్నారు.స్థానికుడు, ఉద్యమకారుడు అయిన సామేల్‌ను ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఇంతటి భారీ మెజారిటీ సాధించిన సందర్భంగా గ్రామ గ్రామాన విజయోత్సవ ర్యాలీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్‌రెడ్డి,కళ్లెం కృష్ణారెడ్డి, కట్ట మల్లారెడ్డి, తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి,పన్నాల రమామల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి పగిళ్ల అశోక్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం సత్యనారాయణగౌడ్, మరాటి రామస్వామి, గోరుగంటి ఉషారామ్ కిషన్‌రావు,గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,బొడ్డుపల్లి అంజయ్య, సైదులుగౌడ్, నాయకులు యోగానందం,నారగాని యాకస్వామి వెంకన్నపసుల రవి యాదవ్, అశోక్ యాదవ్,సుధాకర్, లింగాలరాములుగౌడ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్, అంజి,మల్లేష్, మహేష్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఊహించని పరిణామం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2019 ఉపఎన్నికల్లో గెలుపొందిన శానంపూడి సైదిరెడ్డి ఈసారి ఎన్నికల్లో కూడా తానే ఎమ్మెల్యేగా ఎన్నిక అవుతానని తనను, బీఆర్ఎస్‌ను ఆదరించి తన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనని గెలిపిస్తాయని నాలుగు నెలలకు పైగా నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలు విస్తృత ప్రచారం చేసినప్పటికీ ప్రజలను కలిసినప్పటికీ ఫలితం లేకుంటే పోయింది.ఇది ఊహించని పరిణామం.ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు పెంచుకున్న వ్యతిరేక భావాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి.అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కూడా అదేవిధంగా ఫలితాలు తారు మారయ్యాయి టిఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి పనిచేస్తున్న కార్యకర్తలకు ఊహించని పరిణామం అయినప్పటికీ ప్రజా తీర్పును గౌరవించాల్సిందే నియోజకవర్గంలో జడ్పిటిసిలు ఎంపీపీలు మున్సిపల్ చైర్మన్లు టిఆర్ఎస్ పార్టీని వేయడం కూడా ఆ పార్టీకి తీరని నష్టం కలిగింది.

గాదరి ఓటమికి కారణాలివే..?

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్ ఓటమికి కారణాలు నమ్మిన నాయకులే మోసం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరిన వాటిని గడపగడపకు తీసుకపోవడంలో ఆపార్టీ కార్యకర్తలు ఫెయిల్యూర్ అయ్యారు.ఎమ్మెల్యే కేవలం ద్వితీయ శ్రేణి నాయకులను నమ్ముకోవడమే ప్రధాన కారణం.అట్టి ద్వితీయ శ్రేణి నాయకులు మండలానికి ఒకరిద్దరూ ఉన్న ప్రజలపై వారిదే పెత్తనం చలాయించడం.సామాన్య ప్రజలు ఎమ్మెల్యేను కలవాలంటే ద్వితీయ శ్రేణి నాయకులను కలవాల్సి రావడం ప్రజలకు ఇబ్బందిగా మారింది. మండలానికి ఒకరు ఇద్దరు నాయకులు వారే ఎమ్మెల్యేగా ఫీల్ అవుతూ జనాలనుఇబ్బంది పెట్టడం.దళిత బంధు. బీసీబంధు తదితర పథకాలు కొందరికి చేరడంతో మాకు ఎందుకు ఇవ్వలేదని వ్యతిరేకంగా ఓటు వేశారు.మేము దళితులను కాదా ..మా గ్రామానికి ఆరు మాత్రమే ఇచ్చి మమ్మల్ని మర్చిపోవడం ఎంతవరకు సబబని, మేము ఓటు వేయమని బహిరంగంగానే చెప్పారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ కేటాయించడంతో ఆ సామాజికవర్గమంతా మందులసామేల్ వైపు నిలిచారు.ముఖ్యంగా గాదరి కిశోర్‌కుమార్ స్థానికేతరుడనే పేరు ఉండడం, ముఖ్యంగా ఇసుక దందాలో గాదరి పేరు రావడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు.దళారులను నమ్మి ముఖ్య నాయకులను మరిచి వారికి అనుకూలంగా వ్యవహరించడం. ఏది ఏమైనా గాదరి ఓటమికి అతని వెంట తిరిగిన నాయకులే ముఖ్య కారణమన్న చర్చ సాగుతుంది.

కాంగ్రెస్‌కు జై కొట్టిన ఆత్మకూర్ఎస్

- **దామోదర్‌రెడ్డికి 740 ఓట్లమెజారిటీ**

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

శాసనసభ ఎన్నికల్లో ఆత్మకూరు మండలం హస్తం గుర్తుకు బలం చేకూర్చింది.ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ పోటీలో ఉండగా ఆదివారం లెక్కించిన ఓట్ల ఫలితాలలో కాంగ్రెస్‌కు మండల వ్యాప్తంగా 740 ఓట్ల మెజార్టీ లభించింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కొనసాగుతున్నప్పటికీ సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి విజయం సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించగా మండలంలో కాంగ్రెస్ శ్రేణులు



విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జగదీశ్‌రెడ్డి మూడోసారి గెలుపు సందర్భంగా మండలంలోని ఏపూరు, ఆత్మకూరు గ్రామాల్లో విజయోత్సవాలు నిర్వహించారు.కోటపాడుకు చెందిన విద్యా కమిటీ చైర్మెన్ ఉరుకుప్పల వెంకన్న మంత్రి జగదీశ్‌రెడ్డి గెలిస్తే తిరుపతి కొండమెట్లను మోకాళ్లతో ఎక్కుతావని మొక్కుకొని జగదీశ్‌రెడ్డి గెలుపు ప్రకటించగానే ఆదివారం సాయంత్రం తిరుపతి మెట్లను మోకాళ్లతో ఎక్కి దర్శనం చేసుకున్నారు. ఏపూరు గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు జగదీశ్‌రెడ్డి గెలుపు పట్ల సంబురాలు నిర్వహించారు.


మోతెలో...

ఉత్తమ్‌పద్మావతి గెలుపు పట్ల సంబురాలు

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలు, రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు బట్టిపల్లి నాగమల్లయ్య, గ్రామకార్యదర్శి తాటికొండ సుజిత్, కోల ఉపేందర్, బొడ్డు వెంకన్న, కోలలింగయ్య, కార్మికులు లింగమూర్తి,బొడ్డు ముత్తిలింగమ్మ,బత్తిని శ్యామల, సాయిబత్తిని శ్రీనిధి, కారింగుల లక్ష్మీనర్సమ్మ, కోలపద్మవెంకన్న పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఐ,టీడీపీ శ్రేణులు ఘనంగా సంబురాలు జరుపుకున్నాయి.కోదాడ- హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి రేవంత్‌రెడ్డి సీఎం అంటూ నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా

- చరిత్రను తిరగరాసిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి నేటి ఫలితాలు
- అనిల్ కుమార్ రెడ్డి ఘనవిజయం మెజారిటీ 26,201

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదల నాటినుండి పోలింగ్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కృషి ఫలితమే నేడు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభంఅనిల్ కుమార్ రెడ్డి విజయానికి నాంది. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాల నుండి అభ్యర్థులుపోటీ చేస్తున్నప్పటికీ గెలవకపోవడం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ తరవున పోటీ చేసి ఓటమిపాలైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజల కు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చిన పరిస్థితి ఈ ప్రాంత ప్రజలసమస్యలపై ఉద్యమాలు చేపట్టి వారి సమస్యలను పరిష్కారమయ్యే వరకు పోరాడిన వారు..ఏ ఆపతి ఉన్న నేనున్నాను ప్రతి ఒక్కరిని ఆప్యాయత.చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజల మనసును గెలుచుకున్న అనిల్ కుమార్ రెడ్డి రానున్న ఐదేళ్ల కాలంలో బోనగిరి నియోజకవర్గాన్ని ఎంత మేరకు అభివృద్ధిలోకి తీసుకువెళ్తారు వేచి చూడాల్సిఉంది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఊహించని రీతిలో నిలబడుతున్నాయి గెలుస్తానుకున్న కీలక నేతలు ఓడిపోతుండగా ఎవరు ఊహించని భారీ మెజార్టీతో విజయాలు భువనగిరి లో సైతం ఇలాంటి ఫలితమే వచ్చింది పైల శేఖర్ రెడ్డి 10 సంవత్సరాలు శాసనసభ్యులుగా ఉండి భువనగిరి నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేసి ప్రజలకు సేవలు అందించి తన సొంత నిధులతో అభివృద్ధి చేసినప్పటికీ మూడోసారి ముచ్చటగా గెలవాలని దూసుకెళ్లినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతిలో పైళ్లశేఖర్ రెడ్డి ఓటమి చెందారు.

కాంగ్రెస్ పార్టీ కుంభం అనిల్ కుమార్ రెడ్డికి 1, 02.742 ఓట్లు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి కి 76,541 బిజెపి పార్టీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి 9200 ఓట్లు పోలయ్యాయి.

విజయోత్సవ సంబరాలు

40 ఏళ్ల చరిత్ర తిరగరాసినందుకు భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి గెలుపు తో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామాలలో మున్సిపల్ పురపాలక కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కళ నెరవేరడంతో కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాలసంచాలు కాలుస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాలతో ర్యాలీగా పూర్వ వీధుల గుండా జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం యాదవ్ సామ మధుసూదన్ రెడ్డి రాఘవరెడ్డి భారత లవకుమార్ వాసుదేవ్ సూరపల్లి రాము రమేష్ గునిగంటి రమేష్ దాసర్ల జంగయ్య మక్తల గోవర్ధన్ కర్నాటిబాలరాజు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంభం గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్

వలిగొండ రూరల్: భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులలో నయా జోష్ వచ్చింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కళ నెరవేరడంతో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాలతో ర్యాలీగా పుర వీధుల గుండా జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. వలిగొండ మండలానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడంతో మండల వ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘన విజయం సాధించిన: కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిరూరల్:కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి 25,761 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.దీంతో ఆ పార్టీ నియోజకవర్గ శ్రేణులు సంబురాలు జరుపుకున్నాయి.భువనగిరి గడ్డపై కాంగ్రెస్ 40 ఏండ్ల చరిత్ర తిరగరాసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడారు. ముందుగా నాపై నమ్మకం ఉంచి నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నన్ను నమ్ముకున్న నా వాళ్లకి ఏదో చేయాలని ప్రశ్న ప్రతినిత్యం నన్ను వేధిస్తూనే ఉంటుందన్నారు. నన్ను ప్రేమగా పిలుచుకునే వాళ్ళకు నేనున్నాననే భరోసా ఇచ్చి జీవితాంతం రుణపడి ఉంటాననుకునే రోజు వచ్చిందన్నారు.ప్రజల ప్రతి కష్టాన్ని నా భుజాలపైన వేసుకొని ప్రతినిత్యం వారికోసం శ్రమిస్తానని తెలిపారు.

కాంగ్రెస్ గెలుపు పట్ల సంబురాలు

బీబీనగర్: భువనగిరి అసెంబ్లీ సీటును కాంగ్రెస్ గెలుచుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయు సందర్భంగా మండలకేంద్రంలోని చౌరస్తాలో వద్ద బాణాసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు.బైక్‌ర్యాలీలు నిర్వహించారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్,నాయకులు గోలి నరేందర్‌రెడ్డి, పంజల పెంటయ్యగౌడ్, కాసుల ఆంజనేయులుగౌడ్, పంజల వెంకటేష్‌గౌడ్, బెండె ప్రవీణ్, రాళ్లబండి వెంకటేష్‌గౌడ్, రాళ్లమండి మహేష్‌గౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, టంటం రఘు పాల్గొన్నారు.

భువనగిరి: కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో భువనగిరి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికాయి.పోలింగ్ కౌంటింగ్ కేంద్రం సమీపం నుండి భువనగిరి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలతో డిజె సిస్టంతో ర్యాలీ నిర్వహించారు . కార్యకర్తలు నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అతని కూతురు కీర్తిరెడ్డికి పెద్దఎత్తున శాలువాలు కప్పి పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ గెలుపు ప్రజల గెలుపన్నారు.మీరందరూ చేసిన సమిష్టి కృషి వల్లే గెలిచినానని తెలిపారు.

సంతోషంగా ఉంది: కీర్తిరెడ్డి

మా నాన్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం చాలా సంతోషంగా ఉందని భువనగిరి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అభ్యర్థి కూతురు కీర్తిరెడ్డి పేర్కొన్నారు. నెల రోజులుగా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నిద్రాహారాలు మాని కార్యకర్తలు పనిచేయడం, ప్రచారంలో పలు సూచనలు చేయడం తమకు కలిసొచ్చిందన్నారు. రాష్ట్ర అధిష్టానం, కేంద్రం ప్రత్యేకమైన శ్రద్ధ భువనగిరిపై తీసుకుందన్నారు. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నికలలో ప్రజలు తమకు సూచించిన సమస్యలను తన తండ్రి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.

కూసుకుంట్ల ఓటమికి అసమ్మతి

నవతెలంగాణ-సంస్థ నారాయణపురం

మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమికి ప్రభుత్వ వ్యతిరేకత ఒక కారణమైతే అసమ్మతి, వ్యక్తిగత నిర్ణయాలే ప్రధాన కారణమని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత నెలకున్నప్పటికీ మునుగోడులో సైతం ప్రభుత్వ వ్యతిరేకతకు ఆయన సొంత నిర్ణయాలు ఓటమికి కారణమయ్యాయనే చర్చ జరుగుతుంది. సొంత పార్టీ నేతలే ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడంతో ఆయన ఓటమికి గురైనట్లు తెలుస్తుంది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపణలు మొదటి నుంచి ఎదుర్కొంటూనే ఉన్నారు. పార్టీ పదవులు, ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించడం లేదని ఆరోపణలు జోరుగా ఉన్నాయి. దీనికి తోడు ఇటీవల ప్రభుత్వం చేపట్టిన దళిత బంధు, బీసీబందు, గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు నిరుపేదలైన లబ్ధిదారులకు అందించకుండా తనకు నచ్చిన వారికే కట్టబెట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న చర్లగూడెం రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులు, ప్రభుత్వ ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గంలోని మండలంలో ఆయన సామాజిక వర్గానికి ఆయన బంధువులను ఏజెంట్లుగా పెట్టుకొని ప్రభుత్వ పథకాలను అందజేసే బాధ్యతను అప్ప జెప్పడంతో సొంత పార్టీ కార్యకర్తలు సైతం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. కర్ణుని సావుకి సవాలక్ష కారణాలు అన్నట్టు కూసుకుంట్ల ఓటమికి ఆయన ఒకే సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం ఇవ్వడం ఆయన తీసుకున్న గోతిలో ఆయనే పడ్డట్టు అయిందని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.



రాజగోపాల్‌రెడ్డి విజయం పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చౌటుప్పల్:మునుగోడు ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఆ పార్టీ మున్సిపల్, బ్లాక్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు పబ్బు రాజుగౌడ్, చింతల వెంకట్‌రెడ్డి, చిట్టెంపల్లి శ్రీనివాస్, సుర్కంటి వెంకట్‌రెడ్డి, చిక్క నర్సింహా, మొగుదాల రమేశ్‌గౌడ్, తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్, నల్ల గణేశ్, పల్చం సత్యం, శ్రీను, ఎస్‌కె.జానీబాబు, లందగిరి భీమయ్య పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్య గెలుపుతో సంబురాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య 49వేల పైచిలుకు మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై గెలుపొందారు. ఆదివారం బీర్ల ఐలయ్య సొంత గ్రామం సైదాపురం గ్రామంలో సర్పంచ్ బీర్ల శంకర్, ఉపసర్పంచ్ దుమ్బాల సురేఖ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు కన్నయి ఆంజనేయులు, అచ్చిన సిద్ధేశ్వర్, తోటకూరి మమత, బాలు గౌడ్, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పులేపాక వినయ్, గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య, గ్రామప్రజలు సంబురాలు చేసుకున్నారు.అదేవిధంగా మండలంలోని రామజీపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మొగిలిపాక నరేష్, యూత్ అధ్యక్షుడు కృష్ణస్వామి, ఉప సర్పంచ్ వీరవెల్లి శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు సురేష్, దయ్యాల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ శంకర్, కేశవులు, అరె జాంగిర్, నమిలే నరేష్, కల్లూరి భాస్కర్‌రెడ్డి, నరేష్, వెంకటేష్, ప్రసాద్, కుండె ఆంజనేయులు, మల్లేష్, వెంకటేష్, కొమురయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : కాంగ్రెస్ అలేరు నియోజకవర్గ అభ్యర్థిగా, పోటీ చేసిన బీర్ల. ఐలయ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి.సునీత పై 48900 మెజార్టీతో గెలుపొందడంతో ఆలేరు మండలం లోని పలు గ్రామాలలో చౌరస్తాల వద్ద,పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, రైల్వే గేట్ వద్ద, బహదురుపేటలో కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. తొలి రౌండు నుండి ఉత్కంఠగా ఆసక్తితో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు టీవీలలో, మొబైల్‌లో ఫోన్లలో, వివిధ ఛానల్లో ఓపెన్ చేసుకొని లైవ్‌లో ఫలితాలును తిలకించారు.అలేరు నియోజకవర్గం నుండి, నియోజకవర్గకేంద్రం, మండలంలోని పలు గ్రామాల నుండి లెక్కింపుకేంద్రానికి భారీసంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు,అభిమానులు తరలివెళ్లారు.ఏ నలుగురు కలిసినా కాంగ్రెస్‌కు గెలుపునకు, బీఆర్ఎస్ ఓటమికి దారి తీసిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ నుండి గెలుపొందిన బీర్ల ఐలయ్య నడుం బిగించాలని కోరుకున్నారు. ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం, ఉపాధి హామీ,సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు, ప్రజలకు పార్టీ ఎన్నికల హామీల అమలు జరగాలని కోరారు.కాంగ్రెస్ జెండాలు చేతబూని బైక్‌ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల.అశోక్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్‌రాజు, ఎంఎ.ఎజాజ్, వార్డు కౌన్సిలర్ గుత్తా.శమంతరెడ్డి,మాజీ సర్పంచులు ఆకవరం మోహన్‌రావు, సందుల. సురేష్,నాయకులు, ఎగిడి. మల్లయ్య, గాదె.సోమిరెడ్డి, డాక్టర్.రమేష్, ఎగిడి. శ్రీశైలం,ఎగిడి.రవి, మావిడాల.సోమయ్య, జగతయ్య యాదవ్, ద్వారపు. శంకర్, అబ్బులు, పోరాల. సతీష్,కూల.నరసింహులు ,కుల. సిద్ధులు, వట్టిపల్లి. సిద్ది మల్లయ్య ,చిలుక. కిష్టయ్య,స్వామి,మహేష్, ఎండి. బాబ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-బొమ్మలరామారం



హరహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో మెరుగు అనుష్ రెడ్డి స్వగృహంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.తోట వెంకటేష్,మోకు మధుసూదన్ రెడ్డి, ఈదులకంటి జంగారెడ్డి, గురుస్వాముల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి రావుల భాస్కర్,వంగ మహేష్‌రెడ్డి,గురుస్వామి మేకలకుమార్,చీర శ్రీకాంత్,కుమార్,రాజు, రాగుల శివ, మల్లికార్జున్, రాజిరెడ్డి, విజయ్‌కుమార్, సతీష్, భరత్ పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

సత్తా చాటిన హస్తం

మొదటిపేజీ తరువాయి...

ఎంతో ఆశపెట్టుకున్న కమలం పార్టీకి నిరాశ ఎదురైంది. గెలుస్తామన్నా సూర్యాపేట మునుగోడు నియోజవర్గాలలో ఆ పార్టీ అభ్యర్థులు మూడో స్థానానికి పడిపోయారు. మిగిలిన స్థానాలలో కనీసం పోటీ ఇవ్వలేకపోయారు. ఆరు స్థానాల్లో పోటీ చేసిన సిపిఎం తమ పార్టీ క్యాడర్ ఓట్లతో సరిపెట్టుకుంది. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఓటింగ్ ను సాధించలేకపోయింది. ప్రధానంగా జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్కు కలిసి వచ్చింది. అందులో భాగంగానే అత్యధిక స్థానాలు గెలవగలిగింది. కాంగ్రెస్ నుంచి గెలుపొంది గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను ఓడించి ప్రజలు బుద్ధి చెప్పారు.

గెలుపొందిన అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ,మెజార్టీఓట్లు

1.నల్లగొండ నియోజకర్గం
కాంగ్రెస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి :107405
గెలుపొందిన ఓట్లు54332
బీఆర్ఎస్ కంచర్ల భూపాల్‌రెడ్డి : 53073
పార్వర్డ్‌బ్లాక్ పిల్లి రామరాజు :27096
బీజేపీ శ్రీనివాస్ 7828
సీపీఐ(ఎం) :1439
మొత్తం పోలైన ఓట్లు :204137
2.మిర్యాలగూడ నియోజక వర్గం
కాంగ్రెస్ బత్తుల లక్ష్మారెడ్డి: 1.11963
బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావుకు :64.873
సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి : 3189.
బీజేపీ అభ్యర్థి సాదినేని శ్రీనివాసరావుకు :2970
బత్తుల లక్ష్మారెడ్డి మెజార్టీ 48684
మొత్తం పోలైన ఓట్లు :1,91,235
3.నకిరేకల్‌నియోజకవర్గం
కాంగ్రెస్ వేములవీరేశం :1,32,185 రాగా
గెలుపొందిన ఓట్లు67,849
బీఆర్ఎస్ చిరుమర్తి లింగయ్య :64,336
సీపీఐ(ఎం) బొజ్జచిన్నవెంకులు : 3215
బీజేపీ మొగలయ్య :5587
పోలైన ఓట్లు 201747,
4.మునుగోడు నియోజకవర్గం
కాంగ్రెస్ రాజగోపాల్‌రెడ్డి 118781,
గెలుపొందిన 40138
బీఆర్ఎస్ కూసకుంట్ల ప్రభాకర్‌రెడ్డి :78643
బీజేపీ చలమల్లకృష్ణారెడ్డి 22158
సీపీఐ(ఎం) దోనూరు నర్సిరెడ్డి 2329
మొత్తం పోలైన ఓట్లు :231197
5.నాగార్జునసాగర్‌నియోజకవర్గం
కాంగ్రెస్ జయవీర్‌రెడ్డి : 1,19,831,
మెజార్టీ ఓట్లు 45849
బీఆర్ఎస్ నోముల భగత్ : 63,982
బీజేపీ కంకణాల నివేదితారెడ్డి 6491
మొత్తం పోలైన ఓట్లు :202,210
6.దేవరకొండనియోజకవర్గం
కాంగ్రెస్ బాలునాయక్ 111344,
మెజార్టీ 30021
బీఆర్ఎస్ రవీంద్రకుమార్ :81323
బీజేపీ :9815
పోలైన మొత్తం ఓట్లు213881

7.భువనగిరి నియోజకవర్గం
కాంగ్రెస్ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి :102744,
మెజార్టీ26,202
బీఆర్ఎస్ పైళ్ల శేఖర్‌రెడ్డి : 76541
బీజేపీ గూడూరు నారాయణరెడ్డి :9200
సీపీఐ(ఎం) కొండమడుగు నర్సింహ :1315
మొత్తం పోలైన ఓట్లు :196077
8.ఆలేరునియోజకవర్గం
కాంగ్రెస్ బీర్ల అయిలయ్య :122140
మెజార్టీఓట్లు 49636
బీఆర్ఎస్ గొంగిడిసునీత :72504
బీజేపీ పడగల శ్రీనివాస్ 9659
పోలైన ఓట్లు :212102
9.సూర్యాపేట నియోజకవర్గం
బీఆర్ఎస్ జగదీశ్‌రెడ్డి 75136,
మెజార్టీ ఓట్లు 4605
కాంగ్రెస్ దామోదర్‌రెడ్డి 70531
బీజేపీ సంకినేని వెంకటేశ్వర్‌రావు 40398
బీఎస్పీ వట్టె జానయ్య 13734
మొత్తం పోలైన ఓట్లు 230564
10.తుంగతుర్తి నియోజకవర్గం
కాంగ్రెస్ మందుల సామేల్ :129535,
మెజార్టీ ఓట్లు 50194
బీఆర్ఎస్ గాదరి కిశోర్‌కుమార్ 78441
బీజేపీ కడియం రామచంద్రయ్య 4412
బీఎస్పీ బొడ్డు కిరణ్ 1399
మొత్తం పోలైన ఓట్లు 225237
11.కోదాడనియోజకవర్గం
కాంగ్రెస్ ఉత్తమ్ పద్మావతి :125783,
మెజార్టీ 58679
బీఆర్ఎస్ బొల్లం మల్లయ్యయాదవ్ :67104
సీపీఐ(ఎం) మట్టిపల్లి సైదులు :1186
మొత్తం పోలైన ఓట్లు 206377
12.హుజూర్‌నగర్ నియోజకవర్గం
కాంగ్రెస్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 116707, మెజార్టీ 44888
బీఆర్ఎస్ శానంపూడి సైదిరెడ్డి :71819
బీజేపీ శ్రీలతారెడ్డి :3715
పార్వర్డ్‌బ్లాక్ 8280
సీపీఐ(ఎం) మల్లు లక్ష్మీ :1914
మొత్తం పోలైన ఓట్లు :213702

ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గం	గెలుపొందిన వారు.. విజేత	ఓడినవారు ప్రత్యర్థి
నల్గొండ	కె. వెంకటరెడ్డి.	కె. భూపాల్ రెడ్డి
మిర్యాలగూడ	బి. లక్ష్మారెడ్డి.	ఎన్. బాస్కర్ రావు
సాగర్	కె.జై వీర్ రెడ్డి.	ఎన్.భగత్
దేవరకొండ	బాలు నాయక్	రవీంద్ర కుమార్
మునుగోడు	కె.రాజ్ గోపాల్ రెడ్డి	కె. ప్రభాకర్ రెడ్డి
నకిరేకల్	వేముల వీరేశం	చిరుమర్తిలింగయ్య
కోదాడ	ఎన్. పద్మావతి	బొల్లం మల్లయ్య
హుజర్నగర్	ఎన్ ఉత్తమ్	సైదిరెడ్డి
తుంగతుర్తి	మందుల సామేల్	గాదరి కిషోర్
భువనగిరి	కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి	పైళ్ల శేఖర్ రెడ్డి
ఆలేరు.	బీర్ల ఐలయ్య	గొంగిడి సునీత
సూర్యాపేట	జగదీశ్‌రెడ్డి	ఆర్. దామోదర్ రెడ్డి

ఎవరు ధైర్యం చెడొద్దు ..భవిష్యత్ మనదే

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఓటమిపై పెద్దగా ఆలోచించొద్దు, రాష్ట్రమంతా పార్టీకి నష్టం జరిగిందని,బిఆర్ఎస్ పార్టీకి పడ్డ ఓట్లన్నీ 100శాతం క్యాడర్ ఓట్లేనని మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి ఆదివారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రమంతటా నష్టం జరిగిందని, దాని గురించి పెద్దగా ఆలోచించొద్దని, పార్టీకి పడ్డ ఓట్లన్నీ కేడర్‌వేనని, సామాన్య ఓటర్లు తెలిసి తెలియక బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేసినప్పటికీ, కెసిఆర్ చేసిన పరిపాలన కాంగ్రెస్ పార్టీతో కాదని మాకు తెలుసని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకతాయి పనులు తెలిసి, తెలియక చేస్తే పట్టించుకోవద్దని పేర్కొన్నారు. కోపం తెప్పిస్తారు, ఆకతాయి పనులు చేస్తే, ఆర్గ్యుమెంట్ చేయవద్దన్నారు. హెరిటేజ్ చేస్తారు. హెచ్చి చేస్తారు. ఆకాయితాయి తనం చేస్తారు. ఇన్ని రోజులు చేస్తారా వారం రోజులు చేస్తారు. నెల రోజులు చేస్తారు, పట్టించుకోవద్దు అన్నారు. భవిష్యత్తులో వారే పరిస్థితి తెలుసుకుంటారన్నారు. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికలలో మనం ఏవిధంగా పని చేసుకోవాలో, ఇప్పటినుండే కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ప్రజల మధ్య ఉండాలన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్ముకుని ఉన్నారని ప్రజల మధ్యలో ఉండి పనిచేయాలని కోరారు. ప్రజలు మిమ్మల్ని నమ్ముకున్నారని సూచించారు .

వైభవంగా శివ స్వాముల మహా పడిపూజ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఆదివారం శివ స్వాముల మహా పడిపూజ అంగరంగ వైభవంగా, శివ స్వామి, యేలుగల కుమారస్వామి నివాసంలో నిర్వహించారు. 12 మెట్లు ఏర్పాటు చేసి, తమలపాకులపై మెట్లకి ఇరువైపులా జ్యోతులను వెలిగించారు. స్వామి వారిని వివిధ రకాల పూలతో అందంగా ముస్తాబు చేశారు. పంచామృతాలతో భక్తుల సమక్షంలో మహా శివునికి అభిషేకం నిర్వహించారు. స్వామి పాండు మంత్రోచ్చారణ నిర్వహించారు. శివ స్వాములు బిల్వాష్టకం,మహా శివ పూజ, కాలభైరవాష్టకం భక్తులకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు చింతపండు. వెంకటేష్, బొడ్డు.రమేష్, కొప్పు. ఉమేష్, అయ్యప్ప స్వామి పత్రి.సతీష్,భక్తులు అంబికా దాసు, యేలుగల.ఆంజనేయులు, ఎలుగల . మధుసూదన్, సంతోష్, ఎలుగల.పాపయ్య, కోకల.సందీప్,వడగం మంజుల, ఆకుల. చంద్రమ్మ,ఎలుగల. సువర్ణ, ఎలుగల . స్వర్ణలత, చింతపండు. రజని, కె. లలిత, వి. లక్ష్మి,సోమ శెట్టి. హేమ,ద్వారపు. వసుధ, ఎలుగల.భాగ్యమ్మ,పత్రి. మాధురి,కోకల. శ్రీదేవి,యెలుగల.పద్మ,రాద, యేలగల.శ్రావణ్ బాబు, యేలుగల. సాత్విక్ దేవ్, యేలుగుల.సాహిత్ రాజు, రాధా,కోకల. చెర్రి పండు కోకల. ఆంజనేయులు, సాయి కృష్ణ, రక్షిత తదితరులు పాల్గొన్నారు

ఆలేరు చరిత్రను తిరగరాసిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ- రాజాపేట

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య 49 వేల 674 ఓట్ల మెజార్టీతో గెలుపొందించారు. దీంతో ఆయన ఆలేరు చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ రానీ మెజార్టీ ఆయనకు రావడం జరిగింది.

1972 పున్న రెడ్డి 7375 ఓట్ల మెజార్టీ,

1978 చల్లూరి పోచయ్య 19137 ఓట్ల మెజార్టీ తో గెలుపొందడం జరిగింది. అదేవిధంగా

1983 మోతుకుపల్లి నరసింహులు 7675 ఓట్ల మెజారిటీ

1985 మోత్కుపల్లి నరసింహులు 36146 ఓట్ల మెజారిటీ

1989 మోత్కుపల్లి నరసింహులు 12481 ఓట్ల మెజార్టీ

1994 మోత్కుపల్లి నర్సింహులు 38975 ఓట్ల మెజార్టీ

1999 మోత్కుపల్లి నరసింహులు 7617 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆయుర్వేదించడంతో

2004 లో జరిగిన ఎన్నికలలో కుదుదుల నాగేష్ 24825 ఓట్ల మెజారిటీ గెలుపొందారు

2009 బిక్షమయ్య గౌడ్ 12902 ఓట్ల మెజారిటీ

2014 గొంగిడి సునీత 31477 ఓట్ల మెజారిటీ

2018 గొంగిడి సునీత 33,086 ఓట్ల మెజారిటీతో గెలుపొందాకె, ఇప్పటివరకు జరిగిన శాసనసభ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కు 49వేల 674 ఓట్లు రావడం గమనార్హం. మొత్తం మీద ఇప్పటివరకు ఆలేరు నియోజకవర్గం చరిత్ర పరిశీలించినట్లయితే ఏ అభ్యర్థికి రాని మెజారిటీ బీర్ల ఐలయ్యకు రావడంతో చరిత్ర ను తిరగ రాసినట్టు అయ్యింది

అండర్ - 19 క్రికెట్ జట్టుకు యశ్విర్ గౌడ్ ఎంపిక

నవతెలంగాణ- రాజాపేట



రాజాపేట వాస్తవ్యుడు వుట్కూరి రాజ్‌కుమార్ కుమారుడు యశ్విర్ గౌడ్ అండర్-19 క్రికెట్ హైదరాబాదుకి ఎంపికయ్యారు. ఆదివారం కుటుంబ సభ్యులు వివరాలు చెప్పారు. గుజరాత్ లో జరిగే బిసిసిఐ ప్రతిష్టాత్మక "విజయ్ మార్చంట్ " ట్రోఫీ కి ఎంపిక కావటం గర్వించతగ్గ శుభ పరిణామము ,యేష్వేర్ గౌడ్ ఎంపిక పట్ల రాజాపేట వాసులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-రామన్నపేట

దశాబ్దం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, అభిమాన నాయకుడు వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యంత భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వీరేశం అభిమానులు ఆదివారం మండలకేంద్రంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో వాటి మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, పున్న రమేష్, ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, గోదాసు పృథ్వీరాజ్, రామిణి రమేష్, ఎంపీటీసీ మహమ్మద్ రహన్, గాదె శోభారాణి, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, నర్సిరెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, , ఎండి నాసర్, అప్పం రామేశ్వరం, తెలుగుదేశం మండల నాయకులు మీర్జా ఫజల్ బేగ్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, సాల్వేరు లింగం, కేశవదాసు వెంకటేశం, మోటె రమేష్, బర్ల స్వామి పాల్గొన్నారు.





రాజాపేట : రాజాపేట మండలంలోనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆదివారం బీర్ల ఐలయ్య గెలుపుతో నూతన ఉత్సవం నెలకొంది.ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టపాకులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. మండల నాయకులు బీర్ల ఐలయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి, లక్ష్మణ్ రాపోలు లక్ష్మారెడ్డి, రాంజీ నాయక్, ఇంజనీరేష్, బల్ల యాదేశ్ , ఆడెపు శ్రీశైలం సీతాల వీరయ్య, గొరా బక్కయ్య, అంకతి బాలయ్య, కాలే నర్సింలు, నవీన్ కుమార్, బాల మల్లేశం, మోత్కుపల్లి కళ్యాణ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య గెలుపుపై బీసీ సంఘాల హర్షం

ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసీ నాయకుడు బీర్ల ఐలయ్య గెలుపుపై బీసీ సంఘాలు రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఆలేరు ప్రజలకు కరోనా సమయం నుంచి మొదలుకొని ఇప్పటివరకు అనేక రంగాలుగా విశిష్ట సేవలందించిన బీర్ల ఐలయ్య సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు కీలకమని, అంతిమ తుది తీర్పు ప్రజలది దీనికి నిదర్శనం అని అన్నారు. ఆలేరు చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ రాని మెజారిటీ ఐలయ్యకు రావడం గమనార్హం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షులు చీర మహిపాల్, చిగుళ్ల లింగం, గౌటి లక్ష్మణ్, ఆడెపు శ్రీశైలం, బక్కయ్య, శీతాల వీరయ్య, కాలే నరసింహులు , చీర మల్లేశం,రావుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




DATE OF COUNT




















DATE OF COUNT


TSLA - 2023
Huzurnagar Assembly Co







ఎన్నికల కౌంటింగ్ సెంటర్‌లో దృశ్యాలు














ఒంటెద్దు పోకడలే ఓటమికి కారణం

- కమ్యూనిస్టులను దూరం చేసుకోవడం
- బీజేపీతో లోపాయికారీ ఒప్పందం
- దూరమైన మైనార్టీలు
- ముదిరాజ్‌లకు సీటివ్వకపోవడం
- కర్నాటక గాలివీచడం
- ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు

నవతెలంగాణ-భువనగిరి

కేసీఆర్ ఒంటెద్దు పోకడలే ఓటమి కారణమని పలువురు పేర్కొంటున్నారు.మధ్యంతర మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టులను అక్కను చేర్చుకొని తర్వాత దూరం చేసుకోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.బీజేపీతో లోపాయికారికంగా ఒప్పందాలు చేసుకున్నారని పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అందుకే కమ్యూనిస్టులను పక్కకు పెట్టారని ఆరోపణలు వచ్చాయి.ఈ విషయాన్ని ముస్లిములలో కాంగ్రెస్ ప్రత్యేకంగా ప్రచారం చేసింది.కేసీఆర్ వెంట ఉండే మైనార్టీలలో ముస్లిములు,క్రిస్టియన్లు స్వతహాగా కాంగ్రెస్ అభ్యర్థిని ఆహ్వానించి సమావేశాలు నిర్వహించుకున్నారు. రాష్ట్రంలో ఒక్క సీటు బీఆర్ఎస్ ముదిరాజ్‌లకు సీటు ఇవ్వలేదన్న ప్రచారం పెద్దఎత్తున జరిగింది.భువనగిరి నియోజకవర్గంలో ఆ సామాజిక వర్గానికి పెద్దఎత్తున ఓటు బ్యాంకు ఉంది.భువనగిరి నియోజకవర్గంలో భువనగిరి పట్టణం బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాలలో సుమారు 40 వేల ఓట్లు ఉంటాయి. ముదిరాజ్‌లు అధికంగా ఉన్న ప్రాంతాలలో అతి తక్కువ ఓట్లు వచ్చాయి. ముదిరాజ్‌ల పట్ల అసంతృప్తి ఉన్న విషయాన్ని బీఆర్ఎస్ గ్రహించి ప్రత్యేక సమావేశం నిర్వహించినా పూర్తిస్థాయిలో కోఆర్డినేషన్ చేయలేకపోయింది. ఎస్సీ సామాజిక వర్గం ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్‌కు మద్దతివ్వడం, సీపీఐ మద్దతు ఇవ్వడం కలిసొచ్చింది.సీపీఐ(ఎం), సానుభూతిపరులు, కమ్యూనిస్టులు కాంగ్రెస్ పొత్తు అన్న ప్రచారం పెద్దఎత్తున జరిగింది. ఉద్యోగుల పట్ల కేసీఆర్, కేటీఆర్‌లు అనుచిత వ్యాఖ్యలు చేయడం, అది మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.ఉద్యోగులు నేరుగా కాంగ్రెస్‌కు మద్దతుగా తమ సమావేశాల్లో ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు. వీటన్నింటికీ తోడు కర్నాటక రాష్ట్రంలో బీజేపీని ఓడించడంతో ఆ గాలి ఇటు వైపు ప్రయాణించింది కర్ణాటక రాష్ట్రానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఉపముఖ్యమంత్రులు, ముఖ్యమంత్రులు ప్రచారానికి రావడం జరిగింది. రాహుల్‌గాంధీ పాదయాత్ర, ప్రియాంకగాంధీ భువనగిరి ఆలయంలో ప్రచారం నిర్వహించడం కలిసొచ్చింది.ప్రియాంక గాంధీని చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు ముఖ్యంగా మహిళలు సభ వేదికల వద్దకు వచ్చారు.ఆమె మాట్లాడుతున్న తీరును ప్రశంసించారు. ప్రతి సమావేశంలో 45 నిమిషాలకు తగ్గకుండా ఆమె చిరు వ్యాపారులను, మహిళల పట్ల, మైనార్టీల పట్ల ప్రేమను కురిపిస్తూ వారి సమస్యలను ప్రస్తావించడం ఆకట్టుకుంది. మార్పు కావాలే కాంగ్రెస్ రావాలన్న నినాదం ప్రజలు ఒక్కసారి ఛాన్స్ ఇద్దామని ఆలోచనలకు ఉసిగొలిపింది.కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్‌తో పాటు డబ్బులు ప్రజల వద్దకు చేరేటట్లు చేశారు.నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను కచ్చితంగా గెలిపించాలని ఎన్నడూ లేనంతగా తన మధ్య ఉన్న అభిప్రాయ భేదాలను పక్కకు పెట్టుకుని ఎవరి వార్డులలో గ్రామాలలో వారు ప్రచారం నిర్వహించుకున్నారు. ఆలేరు నియోజకవర్గం భువనగిరి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బలమైన మెజార్టీ వచ్చింది. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నెలల కింద బీఆర్ఎస్‌లో చేరకుంటే ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య మాదిరిగా 50వేల మెజార్టీ వచ్చేదని పేర్కొంటున్నారు. భువనగిరి నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మెన్, ఆ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులకు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో నాయకులపై, కార్యకర్తలపై పట్టు లేకపోవడంతో పట్టణంలో పెద్దఎత్తున మెజార్టీ కోల్పోయింది. స్థానిక కౌన్సిలర్లు,సర్పంచులు, కొందరి పట్ల ప్రజలకు పెద్దఎత్తున అసంతృప్తి ఉంది. ఈ అసంతృప్తిని వాళ్లు ఆ పార్టీ మీద చూపించారు.బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తారని ఆశించి వాళ్ల ధనాన్ని తీసుకున్న కాంగ్రెస్ ప్రచారం నిర్వహించినట్టు పలు ఆరోపణలు వచ్చాయి.

ఎన్నికల ఓట్లు లెక్కింపు ప్రక్రియ ఆద్యంతం కాంగ్రెస్‌కు మెజార్టీ

- భువనగిరిలో కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు సాధ్యం అన్న విశ్లేషకులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గం. 19 రౌండ్లు కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థుల ఓట్ల సంఖ్య వివరాలు

	కాంగ్రెస్,	బీఆర్ఎస్
1.	5809	4865
2.	5510	4547
3.	6008	4516
4.	4511	4038
5.	5303	4308
6.	4524	3926
7.	5255	3189
8.	5824	4631
9.	5724	3980,
10.	6187	4467
11.	6078	4569
12.	5769	5291
13.	5383	4321
14.	5416	4793
15.	5847	4063
16.	4581	3302
17.	5981	3324
18.	5877	3278
19.	2485	903
పిబి..	770	2 2 7

ఓట్లు సాధించారు.

ఆలేరు నియోజకవర్గం 23 రౌండ్ల వారిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓట్లు ఇలా ఉన్నాయి.

	కాంగ్రెస్	బిఆర్ఎస్
01.	4613	3237
02.	5076	3402
03.	5424	4026
04.	4388	3459
05.	4266	2743
06.	4826	2779
07.	5587	3272
08.	4601	2773
09.	5819	3628
10.	6025	3578.
11.	7394	3012
12.	5576	3672
13.	5938	2924
14.	7045	3045
15.	5843	2974
16.	5628	3014
17.	5297	2760
18.	5214	3222
19.	5505	3207
20.	5295	3690
21.	5778	3674
22.	4744	3217
23.	481	309.
పి. బి	739	191

ఓట్లు సాధించారు. మొత్తం బీర్ల ఐలయ్య 1,21,102 ఓట్లు సాధించగా గొంగిడి సునీత 71, 898 ఓట్లు సాధించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి ఆలేరు నియోజకవర్గంతో ముందుకు దూసుకెళ్లింది. భువనగిరి నియోజకవర్గంలో ఎవరు గెలిచినా అతి తక్కువ మెజార్టీతో గెలుస్తారన్న అంచనాలు తారుమారయ్యాయి. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చేసిన సౌమ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి ఓడిపోతే రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు నూకలు చెల్లినట్టేనని రాజకీయ నాయకులు, విశ్లేషకులు, ఉద్యోగులు పేర్కొన్నారు. కాంగ్రెస్ సునామీలో కొట్టుకు పోతారని తెలిపారు. ఫలితాలను చూస్తే ఆ వ్యాఖ్యలు నిజమయ్యాయి.ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి ఆలేరు నియోజకవర్గం మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్‌కు మెజార్టీ కొనసాగింపు జరిగింది.

ప్రత్యేక పరిశీలన

భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన భువనగిరి ఆలేరు నియోజకవర్గం పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ఐదంచెల బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌లోకి ఏజెంట్లకు ఫోన్లు తీసుకోవడానికి అనుమతి ఇవ్వలేదు.ఏర్పాట్లను జనరల్ అబ్జర్వర్ సీఅండ్ మహేశ్వర్ కౌంటింగ్ అబ్జర్వర్ డిఆర్ రూప కలెక్టర్ కె.హనుమంతు జండగే అక్కడనే ఉండి ప్రత్యేక పరిశీలన చేశారు.డీసీపీ రాజేష్ కౌంటింగ్ జరిగే వరకు అక్కడే పోలీసులకు పలు సూచనలు చేశారు.

జర్నలిస్టుల ఇబ్బందులు.

జర్నలిస్టులకు ప్రత్యేకమైన గది ఏర్పాటు చేసిన అది దూరంగా ఉండడంతో జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గతంలో రెండు మార్లు అరోరా కాలేజీలోనే ఏర్పాట్లు చేశారు.అప్పుడే ప్రత్యేకంగా కౌంటింగ్ కేంద్రానికి పక్కనే ప్రత్యేకమైన బోర్డు ఏర్పాటు చేసి షామియాన కుర్చీలు ఏర్పాటు చేసేవారు. అధికారులకు పూర్తిస్థాయిలో ఈ విషయం తెలియకపోవడంతో ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు.మంచినీరు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆరు బయటే నిలబడి సుమారు 7 గంటల నుంచి మూడు గంటల వరకు అక్కడనే ఫలితాల కోసం వేచి చూస్తూ వాటిని తెలుసుకున్నారు. టీ, టిఫిన్ భోజనాలు స్నాక్స్ సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తపరిచారు.

నల్లగొండ మొనగాడు

- ఐదోసారీ కోమటిరెడ్డికి పట్టం కట్టిన ప్రజలు
- 54,332 ఓట్ల మెజారిటీతో ఘన విజయం
- బీఆర్ఎస్ ఓట్లకు గండికొట్టిన పిల్లి రామరాజు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. గత రెండు నెలలుగా నువ్వా, నేనా అన్నట్లుగా సాగిన ప్రచారంలో చివరకు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘన విజయం సాధించారు. నల్లగొండ జిల్లా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో మొదటగా ఖాతా తెరిచింది కోమటిరెడ్డి వెంకటరెడ్డినే. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి రౌండ్ నుంచి చివరి గ్రౌండ్ వరకు ఆదిత్యాన్ని కనబరుస్తూ 107405 ఓట్లను పొంది 54332 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా.. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి 53073 ఓట్లతో సరిపెట్టుకున్నారు. వందల కోట్ల రూపాయలతో నల్లగొండ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశాను.. ఆదరించాలని, అభివృద్ధికి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రజలు అవేమి పట్టించుకోకుండా కోమటిరెడ్డి కి పట్టం కట్టారు. ఇక (ఏ ఐ ఎఫ్ బి) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ కంచర్ల భూపాల్ రెడ్డికి మొదటి రౌండ్ లలో గట్టి పోటీనే ఇచ్చారు. 1వ రౌండు, 3 రౌండ్, 11 రౌండ్ లో కంచర్లకు గట్టి పోటీగా నిలబడ్డాడు. బిఆర్ఎస్ ఓట్లకు గండికొట్టి 27096 ఓట్లను పొంది 3వ స్థానాన్ని దక్కించుకున్నారు.

రౌండ్ల వారీగా నమోదైన ఓట్లు...

నల్లగొండ నియోజక వర్గానికి సంబంధించి మొత్తం 2,44,460 మంది ఓటర్లు ఉండగా 1,99,479 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 3232 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 107405 ఓట్లను పొంది గెలుపొందారు. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి 672 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 53073 ఓట్లను పొందారు. ఏఐఎఫ్బి అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ 27096 ఓట్లను పొందారు.

మొదటి రౌండ్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 6121 ఓట్లు రాగా కంచర్ల భూపాల్ రెడ్డికి 2931 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా రెండవ రౌండ్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 4382, కంచర్ల భూపాల్ రెడ్డికి 2165 వచ్చాయి. మూడవ రౌండ్ లో కోమటిరెడ్డి కి 52 47 రాగా కంచర్లకు 2705, నాలుగవ రౌండ్ లో కోమటిరెడ్డి కి 4903 రాగ కంచర్లకు 25 72, ఆరవ రౌండ్ లో కోమటిరెడ్డి కి 52 92 రాగా కంచర్లకు 22 46, ఏడవ రౌండ్ లో కోమటిరెడ్డి కి 5697 రాగా కంచర్లకు 22 74, ఎనిమిదవ రౌండ్లో కోమటిరెడ్డి కి 5069 రాగ కంచర్లకు 22 71, తొమ్మిదవ రౌండ్లో కోమటిరెడ్డి కి 45 07 రాగా కంచర్లకు 2347 పదవ రౌండ్లో కోమటిరెడ్డి కి 3914 రాగా కంచర్లకు 21 19 వచ్చాయి. అదేవిధంగా 11 వ రౌండ్లో కోమటిరెడ్డి కి 55 79 రాగా కంచర్లకు 2119, 12వ రౌండ్లో కోమటిరెడ్డి కి 47 81 రాగ కంచర్లకు 2555, 13వ రౌండ్ లో కోమటిరెడ్డి కి 5513 రాగ కంచర్లకు 2 5 55, 14వ రౌండ్ లో కోమటిరెడ్డి కి 44 0 6, రాగా కంచర్లకు 24 89, 15వ రౌండ్లో కోమటిరెడ్డికి 5341 రాగా కంచర్లకు 30 28 వచ్చాయి. 16 వ రౌండ్లో కోమటిరెడ్డి కి 4 611 రాగ కంచర్లకు 29 12 17వ రౌండ్లో కోమటిరెడ్డికి 4473 రాగా కంచర్లకు 26 83, 18 వ రౌండ్లో కోమటిరెడ్డి కి 54 88 రాగా కంచర్లకు 3138, 19వ రౌండ్లో కోమటిరెడ్డి కి 5248 రాగా కంచర్లకు 3093, 20వ రౌండ్ లో కోమటిరెడ్డికి 4999 రాగ కంచర్లకు 2841, చివరి రౌండు 21 లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి 1626 రాగా కంచర్ల భూపాల్ రెడ్డికి 935 ఓట్లు వచ్చాయి.

అభివృద్ధిని కాదని..

నల్లగొండ పట్టణం తో పాటు నియోజకవర్గాన్ని 1350 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని చెప్పుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి ఓటమి తప్పలేదు. గెలుస్తానని ధీమా వ్యక్తం చేసిన కంచర్ల భూపాల్ రెడ్డి ఓటమిపాలయ్యారు. ఓవర్ కాన్ఫిడెన్స్, అహంకారపు ధోరణి, నోటి దురుసుతనం, నియోజకవర్గ ప్రజలతో, కార్యకర్తలతో సఖ్యతగా మెలగాకపోవడమే భూపాల్ రెడ్డి ని ఓటమి పాలు చేశాయని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలోను తన వర్గం వారికే కట్టబెట్టుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. సొంత పార్టీ నాయకులతో సఖ్యతగా లేకపోవడంతో ఇటీవలే పదిమందికి పైగా నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీని వీడి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరోపక్క బిఆర్ఎస్ అసమతినేత పిల్లి రామరాజు యాదవ్ ఏఐఎఫ్బి పార్టీ తరపున పోటీలో ఉండటం తోపాటు ప్రచార సమయంలో కంచర్లను తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇవన్నీ కూడా కంచర్ల ఓటమికి కారణంగా చెప్పుకోవచ్చు. అయితే కంచర్ల భూపాల్ రెడ్డి మాత్రం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోవటంలో సహజమని ఓడిపోయిన ప్రజల తో కలిసి ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఏదో ఒకరోజు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో నియంతలాగా పాలిస్తున్న కేసీఆర్ ను ఫామ్ హౌస్ పంపియడమే లక్ష్యంగా బిజెపికి పోయిన కాంగ్రెస్కు వచ్చిన ఏకైక లక్ష్యం కెసిఆర్ ను గద్దెక్కించడమేనని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏదో ఒక రోజు మునుగోడు నుండే ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు . ఆదివారం ఎలుబడిన ఎన్నికల ఫలితాలలో 40 వేల పైచిలుకు అత్యధిక మెజార్టీతో గెలుపొంది విజయోత్సరాలకు వచ్చిన రాజగోపాల్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలు ఘన స్వాగతం పలికి సాల్వాలతో సన్మానించారు ర్యాలీగా వచ్చిన అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ వద్ద ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేసేందుకు అనేక హామీలను ఇచ్చి కెసిఆర్ అమలు చేయకుండా హామీలను విస్మరించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి యామిని నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రణాళిక ఉంటుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం కు సాగు తాగు నీరు తెచ్చేందుకు ప్రాజెక్టులను పూర్తి చేసి , నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మునుగోడు నియోజవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్నారు.నాతో పెట్టుకుంటే ఫామ్ హౌస్ కే పరిమితం అవ్వడం ఖాయమని ఆ రోజే చెప్పా ఈరోజు చేసి చూపించానని పేర్కొన్నారు. పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , మునుగోడు జెడ్పిటిసి నారాబోయిన స్వరూపారాణి రవి ముదిరాజ్ , సింగర్ నల్గొండ గద్దర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలగోని సత్యం , నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బూడిద లింగయ్య యాదవ్ , నారాయణ , తాటికొండ సంతోష సైదులు , పాల్వాయి జితేందర్ రెడ్డి , మేకల ప్రమోద్ రెడ్డి , జిట్టగోని యాదగిరి , ఎండి అన్వర్ , అమర్ పటేల్ , తదితరులు ఉన్నారు.


చిట్యాల

శివనేనిగూడెంలో కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పురపాలిక పరిధిలోని ఒకటవ వార్డు, శివనేని గూడెంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోరుగా సంబరాలు జరుపుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపొందడం పట్ల ఆ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం కృషిచేసిన నూతి సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.


చిట్యాల

రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పై విజయం సాధించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో సంబరాలు చేసుకున్నారు మండల పరిధిలో వేముల వీరేశం కు 11207 ఓట్ల మెజారిటీ వచ్చింది మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 46వేల 831 ఓట్లు ఉండగా 40894 పోలయ్యాయి ఇందులో వేముల వీరేశం కు 23,745, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కు 12,538 ఓట్లు వచ్చాయి. ఆదివారం రాత్రి పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, కాటం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : కాంగ్రెస్ పార్టీ ఘనవిజయంతో నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ ఆధ్వర్యంలో కుందూరు జైవీర్ రెడ్డి గెలుపును హర్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. అనంతరం నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని కలిసి గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వీరితోపాటు వైన్స్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిసాగర్

తిరుమలగిరిసాగర్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జై వీర్ నియోజకవర్గంలో ఇంతవరకు ఎవరు సాదించని 56,310 అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి సంతోషం తో బాణసంచాలు కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాగం శ్రవణ్ కుమార్ రెడ్డి, శాగం పెద్దిరెడ్డి చవ్వ బ్రహ్మానందం రెడ్డి, పసుపు లేటి కృష్ణ, ఎస్కె రహీం, శాగం నాగిరెడ్డి, పిట్టల కృష్ణ, బాలు నాయక్ ,పాండునాయక్, నగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కేతపల్లి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీ సీట్లను గెలుచుకోగా, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యధిక మెజారిటీ 72,000ల ఓట్లతో గెలుపొందడంతో కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు స్వీట్లు మిఠాయిలు తినిపించుకున్నారు భారీగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు.

మెజార్టీ పెంచి భారం పెంచారు

- పేదల కన్నీళ్లు రాకుండా కాపాడే బాధ్యత నాదే
- మేము 12 స్థానాలూ గెలిచినట్టే లెక్క
- పార్లమెంట్ ఎన్నికలకు ముందే 6 గ్యారంటీలతో పాటు చెప్పని హామీలను అమలు చేస్తాం
- విలేకరుల సమావేశంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

"పెద్ద మెజార్టీ ఇచ్చి గెలిపించిన నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. మెజార్టీ పెంచి నాపై మరింత భారాన్ని పెంచారు. పేదలకు కన్నీళ్లు రాకుండా కాపాడుతా.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నల్లగొండ నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా" అని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గెలుపొందిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో ఆగిపోయిన పనులు.. ప్రస్తుతం చేయాల్సిన పనులు అన్నీ పూర్తి చేస్తా. ఎస్ ఎల్ బి సి రంగమార్గం, బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు, మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపడతానన్నారు. డ్రైనేజీతో నల్లగొండ అస్తవ్యస్తమైంది. గతంలో సీఎం కేసీఆర్ ను 5000 కోట్ల రూపాయలు ఇవ్వమని ఎంత బతిమాలిన ఇవ్వలేదు. జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నేను కట్టిన యూనివర్సిటీలో నాపై కక్షతోనో ఏమో కానీ ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేదు. 4000 మంది విద్యార్థులు ఉన్న యూనివర్సిటీలో 20 నుంచి 30 మంది కాంట్రాక్టు ఆధ్యాపకులతో నెట్టుకొస్తున్నారని ఆరోపించారు. నల్లగొండ జిల్లాలో 11 స్థానాలు గెలిచాం ఒక్క స్థానం గురించి ఆలోచించమని గతంలోనే చెప్పాను. అయినా అక్కడ కూడా గట్టి పోటీలు ఇచ్చాం. మంత్రి జగదీశ్వర్ రెడ్డి దోచుకున్నదనంతో 200 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలిచాడు. అయినా 12 సీట్లు మేమే గెలిచినట్లు లెక్క. అధికారులు, ఉద్యోగులు, పోలీసులు నిజాయితీగా పని చేయాలి. ఏకపక్షంగా పోకుండా విధులు నిర్వహించాలి. గతంలోను ఎవరి పైన ఒత్తిడి చేయలేదు. ఇప్పుడు కూడా ఏలాంటి ఒత్తిడి చేయను. నేడు ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పై రివ్యూ కార్యక్రమం ఉంది. దానితోనే నా కార్యచరణ ప్రారంభిస్తా అని అన్నారు. నల్లగొండలో మెడికల్ కాలేజీ పనులు సూర్యాపేట కంటే ముందే ప్రారంభమైన ఆలస్యంగా నెమ్మదిగా కొనసాగుతున్నాయి. ఏ టెండర్లను పూర్తి చేయలేదు. ఆరు నెలల్లోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి ఇల్లు కట్టించి ఇస్తాం. నియోజకవర్గంలో ఒక్క రోడ్డు వేసి 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా 1300 కోట్ల రూపాయల సాంక్షన్ లెటర్ ఇవ్వమని కేటీఆర్ ను కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ముందే 6 గ్యారంటీ లతోపాటు చెప్పని పనులను కూడా పూర్తి చేస్తాం. నూతన ప్రభుత్వంలో నల్లగొండ, ఖమ్మం జిల్లా పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. అమరుడు శ్రీకాంత చారి గుర్చి మాట్లాడుతూ శ్రీకాంతాచారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అమరుల కుటుంబాలకు 250 గజాల స్థలంలో ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారు. అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవానికి ముందు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కు గన్మెన్, కారు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభోత్సవం అనంతరం వెంటనే వెనక్కి తీసుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు అండదండగా ఉంటామని తెలిపారు. అంతకుముందు నల్లగొండ పట్టణంలోవిజయోత్సవరాలని నిర్వహించారు.

సీఎం పదవి అధిష్టానం నిర్ణయం మేరకే..

ముఖ్యమంత్రి ఎవరు అవుతారన్న విషయంపై మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకే సీఎం ఎవరనేది ఉంటుందని తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రకటించిన నిర్ణయం మేరకు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు.

చరిత్రను తిరగరాసిన వీరేశం

రికార్డు స్థాయిలో 68,839 ఓట్ల ఆధిక్యం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మెజార్టీలో నకిరేకల్ చరిత్రను తిరగరాశారు. నకిరేకల్ నియోజకవర్గంలో 2,50,547 ఓట్లకు గాను 2,17,149 ఓట్లు పోలయ్యాయి. ఈ ఓట్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కు పోస్టల్ బ్యాలెట్ కాకుండా 1,32, 185 ఓట్లు రాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 64, 336 ఓట్లు వచ్చాయి. చిరుమర్తిపై వేముల వీరేశం పోస్టల్ బ్యాలెట్ లేకుండా 67,849 ఓట్ల మెజార్టీ సాధించాడు.

ప్రతీ రౌండ్‌లోనూ ఆధిక్యం..

మొదటి రౌండులో వీరేశంకు 5,154 ఓట్లు రాగా చిరుమర్తి లింగయ్యకు 2,723 ఓట్లు వచ్చాయి. రెండవ రౌండ్ లో వీరేశంకు 5,655 ఓట్లు రాగా లింగయ్యకు 2,476 ఓట్లు పోలయ్యాయి, మూడవ రౌండ్‌లో 4,584 వీరేశంకు రాగా 27 22 లింగయ్యకు వచ్చాయి. నాలుగవ రౌండ్ లో వీరేశంకు 50 83 ఓట్లు రాగా చిరుమర్తికి 25 67 ఓట్లు పోలయ్యాయి. ఐదవ రౌండ్ లో వీరేశంకు 5,909 ఓట్లు రాగా లింగయ్యకు 34 53 ఓట్లు వచ్చాయి. ఆరవ రౌండులో వీరేశంకు 6263 ఓట్లు రాగా లింగయ్యకు 2756 ఓట్లు పోలయ్యాయి. ఏడవ రౌండ్లో వీరేశంకు 61 95 ఓట్లు రాగా చిరుమర్తికి 3314 ఓట్లు, 8 వ రౌండ్లో వీరేశంకు 72 73 ఓట్లు రాగా చిరుమర్తికి 38 22 ఓట్లు తొమ్మిదవ రౌండ్లో వీరేశంకు 6,165 ఓట్లు రాగా చిరుమర్తికి 258 ఓట్లు పదవ రౌండ్లో వీరేశంకు 5,746 ఓట్లు రాగా చిరుమర్తికి 2,558 ఓట్లు వచ్చాయి. 11వ రౌండ్‌లో వీరేశంకు 5,080 ఓట్లు రాగా లింగయ్యకు 2,529 ఓట్లు వచ్చాయి. 12వ రౌండ్‌లో వీరేశంకు 5,236 ఓట్లు రాగా లింగయ్యకు 2588 ఓట్లు, 13వ రౌండ్ లో వీరేశంకు 6831 ఓట్లు రాగా లింగయ్యకు 3448 ఓట్లు, 14వ రౌండ్ లో వీరేశంకు 7016 ఓట్లు రాగా లింగయ్యకు 3218 ఓట్లు వచ్చాయి. 15వ రౌండ్ లో వీరేశంకు 6669 ఓట్లు రాగా లింగయ్యకు 35 23 ఓట్లు, 16 రౌండ్ లో వీరేశంకు 5732 ఓట్లు రాగా లింగయ్యకు 2600 ఓట్లు, 17 రౌండ్ లో వీరేశంకు 6585 ఓట్లు రాగా లింగయ్యకు 2750 ఓట్లు, 18 రౌండ్లో వీరేశంకు 6588 ఓట్లు రాగా చిరుమర్తికి 2777 ఓట్లు, 19 రౌండ్లో వీరేశంకు 64 99 ఓట్లు రాగా లింగయ్యకు 2358 ఓట్లు, 20వ రౌండ్ లో వీరేశంకు 6598 ఓట్లు రాగా లింగయ్యకు 3334 ఓట్లు, 21వ రౌండ్ లో వీరేశంకు 5746 ఓట్లు రాగా లింగయ్యకు 3531 ఓట్లు, 22 రౌండ్ లో వీరేశంకు 5578 ఓట్లు రాగా లింగయ్యకు 2762 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ 1918 ఓట్లు పోలుకగా వీరేశంకు 1355 చిరుమర్తి లింగయ్యకు 365 ఓట్లు వచ్చాయి. దీంతో వేముల వీరేశం 68,839 ఓట్ల మెజార్టీతో చిరుమర్తి లింగయ్యపై గెలుపొందారు.

ఇది చారిత్రక తీర్పు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఎమ్మెల్యేగా రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గ ప్రజల సేవే పరమావధిగా పనిచేస్తానన్నారు. ఈ ఎన్నికలలో తన గెలుపులో భాగమైన కోమటిరెడ్డి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారుల నుండి అన్ని వర్గాల ప్రజలను ఘోరంగా మోసం చేశాడని పేర్కొన్నారు. వారంతా ఆవేదనతో, కెసిఆర్ పాలన పట్ల కసితో ఇచ్చిన తీర్పులాగా భావిస్తున్నానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

ఉద్యమ నాయకుడికి పట్టం కట్టిన తుంగతుర్తి ప్రజలు

- తుంగతుర్తి చరిత్రలోనే భారీ మెజార్టీ 51,094
- సామేల్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉప్పొంగిన ఉత్సాహం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలోనే 51,094 భారీ ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ గెలుపొందారు.ఆయన తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌పై గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు 1,29,535 ఓటు రాగా అందులో 1224 పోస్టల్ బ్యాలెట్లు ఓట్లు కూడా వచ్చాయి.డాక్టర్ కిశోర్‌కుమార్‌కు 78441 ఓట్లు వచ్చాయి పోస్టల్ బ్యాలెట్లు 383 తో కలిపి కాగా బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యకు 4412 ఓట్లు రాగా బీఎస్పీ అభ్యర్థి బొడ్డు కిరణ్‌కు 1399 ఓట్లు వచ్చాయి .నోటాకు 1351 ఓట్లు రావడం విశేషం నియోజకవర్గం మొత్తంలో 2,55,017 ఓట్లు ఉండగా అందులో 2,25,237 ఓట్లు పోలయ్యాయి. 15 ఏండ్ల తర్వాత తుంగతుర్తి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి బలంగా ఉన్న నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టచివరి నిమిషంలో టికెట్ సాధించిన మందుల సామేల్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఆ పార్టీ శ్రేణుల్లో అత్యంత ఉత్సాహాన్ని నింపింది.తుంగతుర్తి నియోజకవర్గం ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామేల్ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట ఉండి 14ఏండ్ల పాటు ఉద్యమాన్ని నడిపి నియోజకవర్గవ్యాప్తంగా గ్రామ గ్రామాన గడపగడపకు తిరిగి తిరిగారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వచ్చిన గాదరి కిశోర్‌కుమార్‌కు రెండుసార్లు కేసీఆర్ టికెట్‌ను కేటాయించారు.దీంతో మూడోసారైనా టికెట్‌వ స్తుందన్న ఆశతో ఉన్న తనను కాదని మళ్లీ గాదరికి టికెట్ లభించడంతో మనస్తాపానికి గురై కాంగ్రెస్‌లో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన సమయంలో సర్వేలో సామేల్‌కు ఉన్న ప్రజాబలాన్ని గుర్తించి ఆ పార్టీ టికెట్ ఇచ్చింది.సామేల్ నామినేషన్ వేయడానికి వచ్చిన రోజు స్వచ్ఛందంగా వచ్చిన వేలాది మంది ప్రజానీకాన్ని చూసి నాడే కాంగ్రెస్ గెలుపు ఖాయమని రాజకీయ మేధావులు పరిగణించారు.ఆయనకు ఉద్యమ నేపథ్యం, సామాజికత దళిత సామాజిక వర్గం. స్థానికత ఇవన్నీ కలిసిరావడంతో అఖండ మెజార్టీతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిపై గెలుపు సాధించారు.ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు, అధికార పార్టీ అభ్యర్థి పై ఉన్న తీవ్ర వ్యతిరేకతను ఓట్ల రూపంలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు సామేల్‌ను గెలిపించారు. ద్వితీయ శ్రేణి నాయకత్వం మండలాల్లో ఏకపక్షంగా వ్యవహరించిన తీరు కూడా అధికార పార్టీ ఘోర పరాజయానికి కారణంగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గతంలో ఏ ఎమ్మెల్యే సాధించని



అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా, శక్తిగా మందుల సామేల్ ఘనతకెక్కారు.సామేల్ మంచితనం, ప్రజలతో ఉన్న అనుబంధమే నేడు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా చేసిందని యావత్ ప్రజానీకం రాజకీయ పండితులు, మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు.15 ఏండ్లుగా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరలేదు. కానీ మందుల సామేలు అభ్యర్థిగా ప్రకటించిన నాడే కాంగ్రెస్ జెండా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన రెపరెపలాడింది. అదే ఊపు ఓట్ల వరకు కొనసాగి గెలుపు రూపంలో వరించింది.ఆయనకు వెన్నుదన్నుగా నిలిచిన కోమటిరెడ్డి బ్రదర్స్ మార్క్ రాజకీయం తుంగతుర్తి నియోజకవర్గంలో బాగా పని చేసిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో ఉన్న ప్రతి గ్రామంలో మెజారిటీ వచ్చింది. గతంలో ప్రతిరౌండ్‌లో ఉత్కంఠత ఉండేది కానీ నేటి ఫలితాలలో మొదటిరౌండ్ చివరి రౌండ్ మెజార్టీతో దూసుకెళ్లారు .దీంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రతి మండలకేంద్రంలో భారీఎత్తున బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకుంటున్నారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.తుంగతుర్తిలో విజయం సాధించడమే కాక రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ రావడం ఆ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఏదిఏమైనా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు 15 ఏండ్లుగా దూరమైన అధికారం నేడు చేతికి రావడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రానున్న కాలంలో కాంగ్రెస్ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను మరింతగా చేస్తూ ముందుకు సాగుతుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

58వేల ఓట్లకు పైగా మెజార్టీతో పద్మావతిరెడ్డి ఘన విజయం

- ప్రతి రౌండ్‌లోను బొల్లం పై పూర్తి ఆధిక్యం సాధించిన పద్మావతిరెడ్డి
- మాట నిలబెట్టుకున్న ఉత్తం పద్మావతిరెడ్డి దంపతులు

నవతెలంగాణ-కోదాడరూరల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన ఓట్ల లెక్కింపులు ప్రత్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై పద్మావతిరెడ్డి 58 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.ఓట్ల లెక్కింపులో 19 రౌండ్లు ఉండగా ప్రతి రౌండ్ లో ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై పైచేయి సాధించారు. ప్రతి మండలంలో 8వేలకు పైగా ఓట్లు సాధించారు.టౌన్‌లో 20వేలకు పైగా ఓట్లు సాధించారు.దీంతో నియోజకవర్గంలో సంబురాలు అంబరాన్నంటాయి.కాంగ్రెస్ నాయకులు పద్మావతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతటి భారీ విజయాన్ని ఊహించలేదన్నారు.రాష్ట్రంలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.ఇకపై రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తామన్నారు.ఊహించని విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.భారీ స్థాయిలో 58 వేలకు పైగా మెజారిటీ అందించిన, అందు కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్

- మూడోసారి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నుండి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్‌తో రికార్డు సాధించారు. గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేగా మూడు సార్లు విజయం సాధించిన ఉప్పల మల్సూర్ సరసన జగదీశ్‌రెడ్డి చేరారు.ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో గల గోదాముల కౌంటింగ్ లెక్కింపు అనంతరం జగదీశ్‌రెడ్డి గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి,అర్డీఓ వీరబ్రహ్మేంద్రచారి ద్వారా నియామకపత్రం అందుకున్నారు. అనంతరం ఆయన మీడి యాతో విమాట్లాడారు.అభివృద్ధిని కొన సాగించడం కోసం ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మునుగోడులో కాంగ్రెస్ గెలుపు

40138 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ ఘనవిజయం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై 40138 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం లో మొత్తం 2,52,648 మంది ఓటర్లు ఉండగా 2,31197 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగం చుకున్నారు.39 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 1,18,781 ఓట్లు సాధించారు.బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి78643 ఓట్లు లభించాయి.గత సంవత్సరం జరిగిన ఉప ఎన్నికలతో పోలిస్తే ఆయనకు 18363ఓట్లు తక్కువ వచ్చాయి.బీజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డికి 22158 ఓట్లు పోలయ్యాయి. ఉప ఎన్నికల్లో బీజెపి నుంచి పోటీ చేసిన రాజగోపాల్‌రెడ్డికి 86697 ఓట్లు పోలయ్యాయి.బిజెపికి ఈ ఎన్నికల్లో 64439 ఓట్లు తక్కువ వచ్చాయి.సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డికి 2329 ఓట్లు పోలయ్యాయి.నోటాకు844 ఓట్లు పోలయ్యాయి.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధాన ఫలితమే కాంగ్రెస్ గెలుపు

ఆలేరుటౌన్:మంత్రికి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాన ఫలితమే కాంగ్రెస్ పార్టీ గెలుపని, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, ఆర్.జనార్దన్, డివిజన్ కార్యదర్శి బెజడ. కుమార్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 9 ఏళ్ల దొరల పాలన సాగింది అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పనిచేయాలన్నారు.కలలో హామీ ఇచ్చినట్లుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు సంపూర్ణ నామాలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆర్.సీతా, చిరబోయిన.రాజయ్య , పద్మ, సుదర్శన్ ,సాధుల. శ్రీకాంత్, కుమార్ ,నేగు. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట బాదుషా జగదీశ్‌రెడ్డి

- మళ్లీ ఆయనకే పట్టం
- జై కొట్టిన పట్టణ ప్రజలు
- పోరాడి ఓడిన దామన్న
- మొదటి రౌండ్ నుండే వెనుకంజలో బీజేపీ
- ప్రతి రౌండ్ లో ఆధిక్యతను ప్రదర్శించిన బీఆర్ఎస్
- ప్రభావం చూపని బీఎస్పీ
- ఉత్కంఠ రేపిన ఫలితాలు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట బాదుషాగా మరోమారు బీఆర్ఎస్అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారు. దాదాపుగా రెండు నెలల నుండి జరిగిన ఎన్నికల పోరాటానికి ఆదివారం జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల గొడౌన్ లో నిర్వహించిన ఈవీఎంల కౌంటింగ్‌తో తెరపడింది. ప్రధానంగా అభివృద్ధిని నమ్ముకుని ప్రజలపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్న జగదీశ్‌రెడ్డిని ప్రజలు ఆదరించి రెండోసారి ఎమ్మెల్యేగా దాదాపుగా 4605 మెజార్టీతో గెలిపించారు. అదేవిధంగా జగదీశ్ రెడ్డి మరోమారు గెలుపులో పట్టణ ప్రజలు కీలకంగా మారారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన కౌంటింగ్‌లో తొలి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 4418 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు 4386,బీజేపీకి 1579,బీఎస్పీకి 1013 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మొదటి రౌండ్‌లో 32 ఓట్లతో ఆధిక్యంలో ఉన్నారు. రెండవ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4465,కాంగ్రెస్‌కు 3805,బీజేపీకి 1065,బీఎస్పీకి1980 వచ్చాయి. 660 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో కొనసాగింది. ఇక మూడవ రౌండు వచ్చేసరికి బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి గెలుపు దిశగా పయనించారు. మూడవ రౌండులో కాంగ్రెస్‌కు 3512,బీఆర్ఎస్‌కు 4467,బీజేపీకి 2241,బీఎస్పీకి 472 రావడం జరిగింది. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి 955 ఆధిక్యంలో కొనసాగారు. నాల్గో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4012,కాంగ్రెస్‌కు 2938,బీజేపీకి 2027,బీఎస్పీకి 454 ఓట్లు వచ్చాయి.ఇక్కడ నాలుగో రౌండు పూర్తయ్యేసరికి బీఆర్ఎస్ అభ్యర్థి 1074 ఓట్ల మెజార్టీతో ఆధిక్యంలో ఉన్నారు. 5వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3863,కాంగ్రెస్‌కు 3047, బీజేపీకి 2537,బీఎస్పీకి 399 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 816 ఆధిక్యం వచ్చింది.ఆరో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3802, కాంగ్రెస్‌కు 2909,బీజేపీకి 2377,బీఎస్పీకి 337 ఓట్లు వచ్చాయి.ఇక్కడ బీఆర్ఎస్ 893 ఆధిక్యం వచ్చింది.ఏడవ రౌండ్‌లో కాంగ్రెస్ 2282, బీఆర్ఎస్‌కు 2288,బీజేపీకి 2942,బీఎస్పీకి 283 ఓట్లు వచ్చాయి. ఇక్కడ 654 ఆధిక్యం బీజేపీకి వచ్చింది. 8వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3617, కాంగ్రెస్‌కు 3235, బీజేపీకి 2873, బీఎస్పీకి 314 ఓట్లు వచ్చాయి. 382 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉంది. తొమ్మిదవ రౌండ్లో బీఆర్ఎస్‌కు 3417,కాంగ్రెస్‌కు 3287,బీజేపీకి 2900,బీఎస్పీకి 650 వచ్చాయి. బీఆర్ఎస్ 130 ఆధిక్యం కొనసాగించింది.10 వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3877,కాంగ్రెస్‌కు 3464,బీజేపీకి 2438, బీఎస్పీకి1166 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 413 ఆధిక్యం వచ్చింది. 11వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3880, కాంగ్రెస్‌కు 3520,బీజేపీకి 1980,బీఎస్పీకి 691 ఓట్లు వచ్చాయి.ఈ రౌండ్‌లో బీఆర్ఎస్ 360 ఆధిక్యంలో ఉన్నది.12వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4040, కాంగ్రెస్‌కు 3685,బీజేపీకి 1314,బీఎస్పీకి 555 ఓట్లు వచ్చాయి.బీఆర్ఎస్ అభ్యర్థి 355 ఆధిక్యంలో ఉన్నారు. 13వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3832, కాంగ్రెస్‌కు 4192,బీజేపీకి 1682, బీఎస్పీకి 1197 ఓట్లు వచ్చాయి.360 ఓట్లతో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్నది.14వ రౌండులో బీఆర్ఎస్‌కు 4286, కాంగ్రెస్‌కు 4094,బీజేపీకి 1683,బీఎస్పీకి 571 ఓట్లు వచ్చాయి.ఈ రౌండ్‌లో బీఆర్ఎస్‌లో 192 ఆధిక్యంలో ఉన్నది. పదిహేనవ రౌండ్‌లో బీఆర్ ఎస్‌కు 4280, కాంగ్రెస్‌కు4029,బీజేపీకి 1597, బీఎస్పీకి 341 ఓట్లు రాగా 251 తో బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉంది. 16వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3959,కాంగ్రెస్‌కు 3514,బీజేపీకి 2480, బీఎస్పీకి 918 వచ్చాయి. ఈ రౌండ్‌లో 441 ఓట్లతో బీఆర్ఎస్ ఆధిక్యంలో ఉంది.17లో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3303, కాంగ్రెస్‌కు 3618,బీజేపీకి 1768,బీఎస్పీకి 767 ఓట్లు వచ్చాయి.315 కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింది. 18వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3579 ,కాంగ్రెస్‌కు 4008,బీజేపీకి 1850,బీఎస్పీకి 721 ఓట్లు వచ్చాయి.ఇక్కడ 429తో కాంగ్రెస్ ఆధిక్యం వచ్చింది.19వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3874, కాంగ్రెస్‌కు 4137,బీజేపీకి 2285, బీఎస్పీకి 799 రాగా 263 కాంగ్రెస్ ఆధిక్యత సాధించింది.20వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 1206,కాంగ్రెస్‌కు 991,బీజేపీకి 453,బీఎస్పీకి 106 రాగా 225తో బీఆర్ఎస్ ఆధిక్యం పొందింది.ఈ క్రమంలో పోస్టల్ ఓట్ల లెక్కింపుతో బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి 4605తో ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఈ క్రమంలో ఎన్నికల అధికారి ఆర్‌డీఓ అధికారికంగా గెలిచినట్లు డిక్లరేషన్ సర్టిఫికెట్‌ను జగదీశ్‌రెడ్డికి అందజేశారు.ఈ క్రమంలో ఒకసారి ఓట్ల సరళిని పరిశీలిస్తే తొలి రెండు రౌండ్‌లతో పాటు చివరిరెండు రౌండ్లలో దామోదర్‌రెడ్డి ఆధిక్యం కొనసాగించారు.కానీ మూడవ రౌండు నుండి ఆధిక్యం దిశలో పయనించిన జగదీశ్‌రెడ్డి ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం కొనసాగించారు. ప్రధానంగా పట్టణ ప్రజలు మరోమారు జగదీశ్‌రెడ్డిని ఆదుకోవడంతో రౌండ్‌రౌండ్‌కు ఓట్ల మెజార్టీ పెరుగుతూ వచ్చింది.ప్రధానంగా దామోదర్‌రెడ్డి ఓట్ల లెక్కింపులో జగదీశ్‌రెడ్డితో పోటీపడినప్పటికీ పట్టణంతో పాటు కొన్ని మండలాలు బీఆర్ఎస్‌కు ఆధిక్యం రావడంతో పోరాడి ఓడిపోయారు. ఇక మొదటి రౌండ్ నుండి కూడా బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు ఏ మాత్రం కూడా పోటీ ఇవ్వలేకపోయారు. తొలి రౌండు నుండి చివరి రెండు వరకు ఫలితాలు ఉత్కంఠను రేపాయి.ఎన్నికల అధికారి అధికారికంగా జగదీశ్‌రెడ్డి విజయాన్ని ప్రకటించడంతో జిల్లాలో అభిమానులు,కార్యకర్తలు సంబురాలు జరుపుకుంటున్నారు.



బీఆర్ఎస్ నాయకుల ఫొటోలు ధ్వంసం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైనా సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా బాణ సంచులు కాల్చి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో లక్ష్మారెడ్డి గెలిచాడని వార్తలు రావడంతోనే యువకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి చొరబడ్డారు. యువకులు పెద్ద ఎత్తున గేటును లోపలికి చొరబడి హాల్లో ఉన్న కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు భాస్కర్ రావు ఫొటోలను తొలగించి క్యాంపు కార్యాలయం ముందు ధ్వంసం చేశారు. కెసిఆర్ డౌన్ డౌన్ బిఎల్ఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కొంతసేపు అక్కడే సంబరాలు జరుపుకొని వెళ్లిపోయారు. గెలిచిన వెంటనే క్యాంపు కార్యాలయంలోకి చొచ్చుకొని పోయి యువకులు వీరంగం సృష్టించడంతో పట్టణ ప్రజలు అసహనానికి గురయ్యారు.

ఎక్కువ మెజార్టీ ఇచ్చిన రఘునాథపురం

నవతెలంగాణ -రాజాపేట



ఆలేరు నియోజకవర్గం శాసన సభ ఎన్నికల ఫలితాలలో రాజంపేట మండలం నుండి రఘునాథపురం గ్రామం లో 898 మెజారిటీని ఇవ్వడం జరిగిందని కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ తెలిపారు. ఫలితాలలో 50వేల పై చిలుక పై ఘనవిజయనికి సహకరించిన నియోజక వర్గ ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అనుబంధ సంఘాలకు గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కౌంటిగ్ కేంద్రంలో రాజాపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగే పెంటయ్య గౌడ్, సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, బతెం బాలరాజు, డో కేన భాస్కర్, కలకుంట్ల సంపత్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, సమల పరమేష్, గోలి కిరణ్, ఎలిగేటి మదు, అడేపు నవీన్ కలకుంట్ల భాస్కర్, బల్ల యదేష్, గడ్డమీది రాజు,బతేం కిరణ్ ,బతెమ్ అశోక్ ,తమ్మలి అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి

నవతెలంగాణ-రామన్నపేట

మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ వీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మారోజు అనంతచారి ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎల్బీనగర్ సెంటర్ లో ఒంటిమీద పెట్రోల్ పోసుకొని ఆ మంటలు సైతం సలాం కొట్టేలా చేలరేగుతుంటే అగ్నికి అగ్నికి హాహుతి అవుతూ జై తెలంగాణ అని నినాదించిన గొప్ప ఉద్యమకారుడని ఆయన అన్నారు. శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా విశ్వకర్మలకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా కార్యదర్శి చోల్లేటి పాండురంగాచారి, విశ్వకర్మ సంఘం నాయకులు శానగొండ వెంకటాచారి, గంధమోజు దశరథ చారి, మారోజు రాఘవాచారి, గుంటోజు సైదాచారి, ఎస్.ఎన్ చారి(సుచిత్ర), ఆకవరం ఉదయ్ చారి, దేవరకొండ నరసింహచారి, చెన్నోజు శ్రీను, తెలంగాణ ఉద్యమ నాయకులు ఎండి నాసర్, గోపగాని ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు పట్టాభిషేకం...

- వీరేశంకు చారిత్రాత్మకమైన గెలుపు
- ప్రజా అభిమానానికి అధికార పక్షం కకావికలం
- తిట్లపురాణానికి.. ఓట్లతో దండన
- కోమటిరెడ్డి సోదరుల అండ కొండంత
- విపత్కాలంలో ఆపద్భాంధవుడిలా సేవలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు. చారిత్రాత్మకమైన తీర్పునిచ్చి నియోజవర్గం నా కుటుంబం ప్రజలే నా కుటుంబ సభ్యులు అని ప్రజాసేవకు అంకితమైన వేముల వీరేశంకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత భారీ మెజార్టీతో గెలుపు నిచ్చారు. నియోజవర్గ మొత్తం 2 లక్షల 50 వేల 547 ఓటర్‌లు ఉండగా 2,01,747 ఓట్లు పోలయ్యాయి. అందులో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు 1,32,185 ఓటర్లు వేసి ఆదరించగా బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు 64,336 ఓట్లు వేసి రెండో స్థానంలో నిలిపారు. సీపీఐ(ఎం)కు 3,215, బీజెపి 5,587, బీఎస్పీ 2,562, నోటాకు 961 ఓట్లు వచ్చాయి.

వీరేశంకు చారిత్రాత్మకమైన గెలుపు..

2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకుల కుట్రతో ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకొని స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవిచూసిన వేముల వీరేశంకు నియోజవర్గ ప్రజలు జరిగిన అన్యాయాన్ని గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వేముల వీరేశం ప్రజలకు చేసిన సేవను ఓట్ల రూపంలో 67 వేల 849 మెజార్టీ ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకత్వం పార్టీ టికెట్ ఇవ్వకుండా 2018 సంవత్సరంలో కాంగ్రెస్‌లో గెలిచి అప్పటి టీఆర్ఎస్‌లో చేరిన చిరుమర్తి లింగయ్యకు టికెట్ ఖరారు చేసి, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంను పరిగణలోకి తీసుకోకుండా నిరాకరించడంతో కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంది. వేముల వీరేశం 2014 నుంచి 18 వరకు ఎమ్మెల్యేగా ఉండి వ్యక్తిగతంగా విద్యాభివృద్ధి కోసం, ఉపాధి కోసం, చేసిన సేవలను గుండెలకు హత్తుకుని భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. 2023 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎవరికి కూడా రానీ మెజార్టీ వేముల వీరేశంకు అందించి చరిత్రను సృష్టించారు.

ప్రజాభిమానానికి అధికార పక్షం కకావికలం..

బీఆర్ఎస్ ప్రభుత్వం తమ అభ్యర్థి కుట్రతో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందగా కాంగ్రెస్ ఎమ్మెల్యేను పార్టీ ఫిరాయించి చేర్చుకొని వేముల వీరేశం ఓటమి చవిచూసిన దగ్గర నుంచి ఎన్నికలు వచ్చేంతవరకు వేముల వీరేశం పార్టీని న మ్ముకొని ప్రజా సేవ చేస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజా ఆ మానాన్ని పొందినప్పటికీ కూడా పార్టీ అధినేత కేసిఆర్ బిఆర్ఎస్ టికెట్ ను కేటాయించలేదు. దీంతో నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎర్రజెండా నీడలో విద్యార్థి దశ నుంచే రాజకీయాన్ని అందిపుచ్చుకొని ప్రజాసేవ కు అంకితమైన వేముల వీరేశం కు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు 2014, 2018 లో లో జరిగిన ఎన్నికల కంటే భిన్నంగా వేముల వీరేశం కు భారీ మెజార్టీతో పట్టం కట్టారు.

తిట్లపురాణానికి ఓట్లతో దండన..

బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య 2023 ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన దగ్గర నుంచి ఎన్నికల ముగిసే వరకు ఎన్నికల ప్రచార సభల్లో

కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం కు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కు, వేముల వీరేశం తో ఉన్న క్యాడర్ కు ప్రతి సమావేశంలో తిట్ల పురాణం, అసత్యపు ప్రచారాలను చేయడంతో నియోజవర్గ ప్రజలు అవేమీ పట్టించుకోకుండా బి ఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కు ఓట్ల రూపంలో దండించారు. నియోజవర్గంలోని ఆరు మండలాల్లో ప్రతి మండలం నుంచి పది వేలకు పైగా మెజార్టీని అందించి చిరుమర్తి లింగయ్య ను ప్రజాక్షేత్రంలో ఓడించారు. నియోజకవర్గంలో తాము ఏంటో చూపిస్తామంటూ నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో మెజార్టీ ని అందించారు.

కోమటిరెడ్డి సోదరుల అండ కొండంత..

2023 ఎన్నికల ను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నీ వీడి కాంగ్రెస్ లో చేరిన వేముల వీరేశం కు కోమటిరెడ్డి సోదరులు అక్కున చేర్చుకుని కొండంత అండగా నిలిచారు. నల్లగొండ ఎమ్మెల్యేగా బరిలో ఉన్న కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మునుగోడు నియోజకవర్గ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీలో ఉన్నప్పటికీ నియోజవర్గంలో ఉన్నా అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు, దిశా, నిర్దేశం చేస్తూనే ప్రచారంలో భాగస్వాములు అయ్యారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరో సోదరుడు అనిల్ రెడ్డి స్వయంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని అండగా నిలిచారు.

విపత్కాలంలో ఆపద్భాంధవుడిలా వేముల వీరేశం !

నకిరేకల్ నియోజకవర్గంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తన నియోజకవర్గ ప్రజలను తన ప్రాణాలను అడ్డు పెట్టి కంటికి రెప్పలా కాపాడుకుంటానని 2009లో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనను పార్టీ ప్రజాప్రతినిధిగా నియమించిన నాటి నుంచి అదే ఉక్కు సంకల్పంతో నేటి వరకూ పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం పనిచేస్తూ వచ్చారు.. నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా సంకల్పించి. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ నకిరేకల్ నియోజకవర్గ ప్రజల దరి చేరొద్దనే ఉద్దేశంతో ప్రతి పౌరునికి ఆయూష్ మంత్రిత్వశాఖ వారిచే తయారు చేయబడిన ఆయుర్వేద మందును వైద్య నిపుణుల సహకారంతో ఇమ్యూనిటీని పెంచే మాత్రలను పంపిణీ చేశారు. ఇమ్యూనిటీ పెంచే కషాయ వితరణ కేంద్రాలను నియోజకవర్గ వ్యాప్తంగా 10 కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 5 లక్షల మందికి రెండు నెలల పాటు 11 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కరోనా మొదటిదశలో వైరస్ సోకకుండా చేసిన ప్రయత్నాల్లో ప్రగతి సాధించినప్పటికీ నియోజకవర్గంలో కరోనా వైరస్ విజృంభించింది. కరోనా కట్టడి కోసం తల్లడిల్లిపోయా కరోనా భయకరమైన వైరస్ గా విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు భయబ్రాంతులకు గురవుతుండడాన్ని గమనించి వైరస్ సోకి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హెూం ఐసోలేషన్లో ఉంటూ నివారణా చర్యలు తీసుకుంటున్న 3,500 మందిని ప్రత్యక్ష్యంగా కలిసి మనోధైర్యం కల్పించాను. మరో 1500 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్న విషయం తెలిసి ఆసుపత్రులకే వెళ్లి వారికి ధైర్యం చెప్పాను.నియోజకవర్గ వ్యాప్తంగా 7500 మందికి బలవర్ధకమైన ఆహారపదార్థాలు, రోగనిరోధకశక్తిని పెంచే మందులను కిట్ రూపంలో అందజేశాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఫోన్ కార్యక్రమంలో వీడియోకాల్స్ ద్వారా బాధితులతో మాట్లాడడం, వైద్యులతో మాట్లాడించడం వారిలో మనోధైర్యం నింపేందుకు కృషి చేశారు. ప్రతి మనిషికి భయాన్ని దూరం చేసి ఆత్మస్థైర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.. మొత్తంగా 8వేల మంది కరోనా బాధితులకు సేవలందించారు. ఈ క్రమంలో వీరేశంకు కరోనా ప్రబలినా, ఆయన తోటి కార్యకర్తలకు ప్రబలినా ఈ సంకల్పాన్ని ఆపొద్దనే ఉద్దేశ్యంతో మనోధైర్యాన్ని పెంచుతూ ముందుకే సాగారు.ప్రాణాలను పణంగా పెట్టి గౌరవ ప్రదంగా అంతిమ మజిలీ..! కరోనా వైరస్ ప్రబలి మృతి చెందిన వ్యక్తులను స్వంత కుటుంబ సభ్యులే తాకడానికి భయపడుతున్న తరుణంలో నియోజక వర్గంలో ఉన్న ఆప్తులు, మిత్రులు, ప్రజలు చనిపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. కానీ కరోనా సమయంలో ఎనిచచిపోతే అందర అనాధ శవాల మాదిరిగా చనిపోకూడదని ప్రత్యక్షంగా 350 మంది కి అంతక్రియలు చేశారు పరోక్షంగా అనుచర గణం ద్వారా మరో 50 మందికి అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజలకు చేసిన సేవతో 2023 శాసనసభ ఎన్నికల్లో ప్రజల అభిమానాన్ని ఓట్ల రూపంలో పొందారు.

మిర్యాలగూడలో కాంగ్రెస్ హవా

- బీఎల్ఆర్‌కి కలిసొచ్చిన సామాజిక సేవ
- కాంగ్రెస్ పార్టీ బలం, వేవ్ మెజార్టీకి కారణం
- భాస్కర్‌రావుపై వ్యతిరేకతతోనే ఓటమి
- మూడో స్థానంలో నిలిచిన సీపీఐ(ఎం)

నోటాకు 521 ఓట్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. 2014లో గెలుపొందిన కాంగ్రెస్ 2018లో గులాబీ జెండా ఎగరేసింది. మళ్లీ ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. ఆ పార్టీ నుంచి పోటీ చేసిన బత్తుల లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీ సాధించి మిర్యాలగూడ చరిత్ర లో లేని విధంగా రికార్డు సాధించారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భకల లక్ష్మారెడ్డికి 1,12,522 ఓట్లు పొందగా బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావుకు 65,239 ఓట్లు వచ్చాయి. 47 వేల 253 ఓట్లు మెజార్టీ సాధించి రికార్డు బద్దలు కొట్టారు. కాగా ఇంత మెజార్టీ రావడంలో బత్తుల లక్ష్మారెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ బలం ప్రస్తుతం ఆ పార్టీకున్న వేవ్ అధిక మెజార్టీతో గెలుపుకు కారణమైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు పై అవినీతి ఆరోపణలు ఉండడంతో పాటు అహంకారంతో వ్యవహరించటం, సంక్షేమ పథకాలు సొంత పార్టీ కార్యకర్తలకు ఇవ్వడంతో ఓడిపోవడానికి కారణమైంది. ఆయన పట్ల ప్రజల తీవ్ర వ్యతిరేకత ఉండటం వల్ల డబ్బు మద్యం విపరీతంగా పంపిణీ చేసిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఒంటరిగా పోటీ చేసిన సీపీఐ(ఎం) నుండి జూలకంటి రంగారెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. బిజెపి అభ్యర్థి సాదినేని శ్రీనివాసరావు నాలుగో స్థానంలో నిలిచారు. కంప్యూటర్ గుర్తు ఉన్న స్వతంత్ర అభ్యర్థి సయ్యద్ ఫరూక్ 1155 ఓట్లతో ఐదువ స్థానంలో నిలిచారు. ఈ నియోజవర్గం నుండి 23 మంది పోటీ చేయగా నోటాకు 521 ఓట్లు వచ్చాయి. నియోజవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఒకసారి పిడిఎఫ్, 5 సార్లు సిపిఎం, ఏడుసార్లు కాంగ్రెస్, ఒకసారి టిఆర్ఎస్, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది.

బీఆర్ఎస్ కోటకు బీటలు

- ఏరులై పారిన కాంగ్రెస్‌కు ఓట్లు
- చరిత్ర తిరగరాసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
- ఆలేరు పల్లకి ఎక్కిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ కోటాలకు బీటలు వారాయి. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి మెజార్టీ దక్కేటట్లు చేశారు.



పటిష్టమైన అభ్యర్థులుగా ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమిపాలయ్యారు. సుమారు 45 ఏళ్లకు పైగా బోని చేయని కాంగ్రెస్ పార్టీకి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపుతో ఊపిరి పోశారు. ప్రజలు బీర్ల ఐలయ్యకు అత్యధిక మెజార్టీతో ఆలేరు నియోజకవర్గ పల్లకి ఎక్కించారు. అతి తక్కువ మెజార్టీతో గెలుస్తారన్న రాజకీయ విశ్లేషకుల ప్రజల అంచనాలను తారుమారు చేస్తూ ఇరువురు అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో దూసుకుపోయారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి 1,02,072 ఓట్లు తో పాటు 770 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో మొత్తము 1,02,842 ఓట్లు సాధించగా బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి 76,3011 ఓట్లతో పాటు 227 పోస్టల్ బ్యాలెట్లు తో కలిపి మొత్తం 76,311 ఓట్లు సాధించారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి 26,34 ఓట్లు సాధించారు. ఇరువురు అభ్యర్థులు ప్రతి రౌండ్లో తన ఆధిపత్యాన్ని చూపించారు. ప్రత్యర్థుల అంచనాలు తారుమారు చేశారు

40 ఏండ్ల చరిత్రను తిరగరాశారు

సమిష్టి కృషి ఫలితం తన గెలుపు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి నియోజకవర్గం లో సుమారు 40 సంవత్సరాలు పైగా కాంగ్రెస్ ఈ స్థానాన్ని దక్కించుకోలేదని ప్రజలు తనను గెలిపించి ఆ చరిత్రను తిరగరాసారని కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కౌంటింగ్ అనంతరము విలేకరులతో మాట్లాడారు. తన గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు ప్రజలందరికో అభినందనలు తెలిపారు. తన గెలుపు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భువనగిరి నియోజకవర్గం గెలుపు ప్రత్యేకమైనది అన్నారు. పలు సర్వేలలో బీ ఆర్ ఎస్ అభ్యర్థి గెలుస్తారని కొన్న అందరు సమిష్టి కృషితో తన గెలుపు సునాయాసమైందన్నారు. తన కుటుంబ సభ్యులు బంధువులతో పాటు ప్రజలు మేధావులు ఆదరించారన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తను ఎన్నికల్లో పేర్కొన్న హామీలు దశలవారీగా పూర్తి చేస్తారని తెలిపారు.

ప్రజల గెలుపు -బీర్ల ఐలయ్య

తన గెలుపు ప్రజల గెలుపుని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. గెలుపు అనంతరం కౌంటింగ్ కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడారు. ముందుకు నడిపించిన ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యర్థులు ఎన్ని డబ్బులు పంచినా తన వైపే ఉండడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు. ప్రభుత్వ ఆరు పథకాలతో పాటు ఆలేరు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.



ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల పక్షమే
- పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం భువనగిరిలో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టరన్నారు. కాంగ్రెస్ పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండాలని ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ చట్టబద్ధంగా చేయాలని కోరారు. ప్రజలు తమ కాలపై తాము నిలబడే విధంగా విద్యా వైద్యం ఉపాధి భూ సమస్యలపై సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని కోరారు. గత బీఆర్ఎస్ అప్రజాస్వామిక విధానాలను ప్రజలు తిరస్కరించారని నియంతృత్వంగా వ్యవ హరించిన పాలకులకు ఏనాడైనా ఓటమి తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, ఎంఐఎం మతోన్మాద ప్రమాదం పొంచి ఉన్నదని ఈ శక్తుల ఎడల కాంగ్రెస్ కఠినంగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. యాదాద్రి జిల్లాలో సీపీఐ(ఎం) భువనగిరి, మునుగోడు నకిరేకల్ స్థానాల్లో సిపిఎం కి ఓటు వేసిన ప్రజలందరికీ సీపీఐ(ఎం) కృతజ్ఞతలు తెలియజేస్తుందని ప్రజా సమస్యలపై తమ పోరాట కార్యచరణ కొనసాగుతుందని గెలిచిన ఓడిన ప్రజలకు అండగా ఉంటుందన్నారు. భువనగిరి సీపీఐ (ఎం) అభ్యర్థిగా పోటీ చేసిన కొండ మడుగు నరసింహ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) విధానాలను ప్రజలకు తెలియజేస్తూ పాలకుల బండారం బయట పెడుతూ విస్తృత ప్రచారం కొనసాగించామని.. ప్రజల్లో తిరుగుచున్న సందర్భంలో అనేక సమస్యలు దృష్టికి వచ్చాయని వీటిపై పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ మాయ కృష్ణ నాయకులు అబ్దుల్లా పురం వెంకటేష్, ఎస్‌కే. లతీఫ్, వడ్డెమాను వెంకటేష్.ఎల్లంల సత్య నారాయణ,కళ్లెం లక్ష్మీనరసయ్య, ఎండి.సలీం పాల్గొన్నారు.

40ఏండ్ల చరిత్రను తిరగరాసిన కాంగ్రెస్

- సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మెన్ ఎల్లాముల జంగయ్య యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి చరిత్రలోనే 40 ఏండ్ల చరిత్రను అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగరాసారని భువనగిరి సింగిల్ విండో మాజీ వైస్ చైర్మెన్ జంగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన కుంభ అనిల్ కుమార్ రెడ్డి 26,202 మెజార్టీతో గెలిచిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ సమిష్టి నాయకత్వంతో సమన్వయంతో పనిచేసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. గతంలో ఉన్న సాంప్రదాయాలను తలకిందులు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబంలాగా పనిచేసి భువనగిరి ఖిల్లాపై జెండా ఎగరవేసిందన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత తొమ్మిదేండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాతో పాటుగా భువనగిరి నియోజకవర్గం లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కరోనా సమయంలో అనిల్ కుమార్ రెడ్డి అందించిన సేవలు భువనగిరి ప్రజలు మర్చిపోలేదు అన్నారు. పేదలకు విద్యార్థులకు వారికి కావాల్సిన ఆర్థిక సహాయం అడగక ముందుకు అందించారని, ఆయన సేవలకు గుర్తింపుగానే ఈరోజు ఎమ్మెల్యేగా గెలుపొందారని ఈ విజయం ఏ ఒక్కరిది కాదని భువనగిరి ప్రజల విజయమన్నారు.

కాంగ్రెస్ గెలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు

- చీమల కొండూరు మాజీ సర్పంచ్ జీలుగు సతీష్ పవన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు అని భువనగిరి ప్రజల విజయమని చీమల కొండూరు మాజీ సర్పంచ్ జీలుగు సతీష్ పవన్ అన్నారు. భువనగిరిలో 40 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం భువనగిరి ప్రజల విజయంగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గతంలో ఎన్నడు లేని విధంగా కలిసికట్టుగా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీని గెలిపించాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మండల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ కుటుంబం సమిష్టి విజయం

- పార్టీ నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టిగా భువనగిరికి కాంగ్రెస్ పార్టీ జెండాను సగౌరవంగా ఎగరవేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి అన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజవర్గ ఎమ్మెల్యే గెలుపొందిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానికుడైన కుంభ అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందించారని, ఆయన చేసిన సేవలు ఆయనను గెలిపించాలని అన్నారు. భువనగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలోని మూడు స్థానాల్లో కాంగ్రెస్ జయకేతనం

- ఒక్కస్థానంతో సరిపుచ్చుకున్న బీఆర్ఎస్
- జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో పలు పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య ఉత్కంఠ రేపిన పోరు ఆదివారం వెలువడిన శాసనసభ ఫలితాలతో ఉత్కంఠకు తెరపడింది. ప్రధానంగా జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ శాసనసభ స్థానాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు



మధ్య నువ్వా.. నేనా అనే విధంగా పోటీ నడిచింది. ఈ క్రమంలో గెలిచేది ఎవరో కూడా నిర్ణయించడంలో అభ్యర్థులతో పాటు పలువురు అయోమయానికి గురయ్యారు. ఈ క్రమంలో సూర్యాపేటలో గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిపై విజయం సాధించారు. అదేవిధంగా తుంగతుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు జయభేరి మోగించారు.అదేవిధంగా కోదాడ శాసనసభ స్థానం నుండి బొల్లం మల్లయ్యయాదవ్‌పై కాంగ్రెస్ అభ్యర్థిని పద్మావతి గెలుపొందారు. హుజూర్‌నగర్‌లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై భారీ విజయం సాధించారు.మూడు నియోజకవర్గాల్లో కూడా అభ్యర్థుల మధ్య గెలుపోటములు దోబూచులాడాయి. కాగా సూర్యాపేట మినహాయిస్తే మిగిలిన మూడు నియోజకవర్గాలో కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ అభ్యర్థులకు చుక్కలు చూపించారు. ఏది ఏమైనప్పటికీ జిల్లాలో బీఆర్ఎస్ నాలుగు స్థానాల్లో నుండి ఒక స్థానాన్ని మాత్రమే దక్కించుకోగా కాంగ్రెస్ గతంలో ప్రాతినిధ్యం లేకపోగా ఈసారి మాత్రం జిల్లాలో మూడు స్థానాల్లో విజయం సాధించి సంచలనం సృష్టిస్తోంది. దీంతో జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకుంటున్నారు.

హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డిపై 44,888 ఓట్ల మెజారిటీ

నవతెలంగాణ-నేరేడుచర్ల



హుజూర్నగర్ ఎమ్మెల్యేగా కెప్టెన్ నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఘనవిజయం సాధించారు.గత నెల 30న జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిపై 44,888 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 18 రౌండ్లుగా జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆదిత్యం కనబరుస్తూ వచ్చింది.1,16,707 ఓట్లు కాంగ్రెస్‌కు రాగా బీఆర్ఎస్‌కు 71,819 ఓట్లు వచ్చాయి.నేరేడుచర్ల మండలంలోని 43 బూత్‌లు ఉండగా రెండు బూత్‌లు మినహా 41 బూతులలో కాంగ్రెస్ ధిపత్యం కనబరిచింది. ఈ గెలుపుతో నేరేడుచర్ల పట్టణంలోని మండలంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నాయి.

గెలిచిన అభ్యర్థులు

నం.	నియోజకవర్గం	అభ్యర్థి	సమీప అభ్యర్థి	పోలైన ఓట్లు	వచ్చిన ఓట్లు	మెజార్టీ
1	సిర్పూర్	పాల్వాయి హరీష్‌బాబు	కోనేరు కోనప్ప		63043	3043
2	చెన్నూర్ (ఎస్సీ)	వివేక్ వెంకటస్వామి	బాల్క సుమన్		87541	37515
3	బెల్లంపల్లి (ఎస్సీ)	గడ్డం వినోద్	దుర్గం చిన్నయ్య		82217	36878
4	మంచిర్యాల	ప్రేమ్‌సాగర్‌రావు	రఘునాథ్‌రావు		105486	66116
5	ఆసిఫాబాద్ (ఎస్టీ)	కోవలక్ష్మి	శ్యామనాయక్		82,951	22832
6	ఖానాపూర్ (ఎస్టీ)	వెడ్మ బొజ్జు	జాన్సన్ నాయక్		53921	4289
7	ఆదిలాబాద్	పాయల్ శంకర్	జోగు రామన్న		66468	6147
8	బోథ్ (ఎస్టీ)	అనిల్ జాదవ్	సోయం బాపురావు		76297	23023
9	నిర్మల్	ఏలేటి మహేశ్వర్‌రెడ్డి	ఇంద్రకరణ్‌రెడ్డి		106400	50,703
10	ముధోల్	రామారావు పటేల్	విఠల్‌రెడ్డి		97501	15489
11	ఆర్మూర్	పైడి రాకేశ్‌రెడ్డి	పొద్దుటూరి వినయ్‌రెడ్డి		72,658	29,669
12	బోధన్	పి.సుదర్శన్‌రెడ్డి	షకీల్ ఆమేర్		66,963	3,062
13	జుక్కల్ (ఎస్సీ)	తోట లక్ష్మీకాంతారావు	హన్మంత్‌షిండే		64,489	1,152
14	బాన్సువాడ	పోచారం శ్రీనివాస్‌రెడ్డి	ఏనుగు రవీందర్‌రెడ్డి		76,278	23,464
15	ఎల్లారెడ్డి	మదన్‌మోహన్‌రావు	జాజాల సురేందర్		86,989	24,001
16	కామారెడ్డి	వెంకటరమణారెడ్డి	కేసీఆర్		66,652	6,741
17	నిజామాబాద్ (అర్బన్)	ధనపాల్ సూర్యనారాయణగుప్త	షబ్బీర్‌అలీ	1,84,332	75,240	15,387
18	నిజామాబాద్ (రూరల్)	రేకులపల్లి భూపతిరెడ్డి	బాజిరెడ్డి గోవర్ధన్	1,95,018	78,378	21,963
19	బాల్కొండ	వేముల ప్రశాంత్‌రెడ్డి	ముత్యాల సునీల్‌కుమార్		70,417	4,553
20	కోరుట్ల	డాక్టర్ కే.సంజయ్	ధర్మపురి అర్వింద్		72,115	10,305
21	జగిత్యాల్	డాక్టర్.సంజయ్	టి.జీవన్‌రెడ్డి		70,243	15,822
22	ధర్మపురి (ఎస్సీ)	అడ్లూరిలక్ష్మణ్‌కుమార్	కొప్పుల ఈశ్వర్		91,393	22,039
23	రామగుండం	మక్కాన్‌సింగ్‌ఠాకూర్	కోరుకంటి చందర్		92,227	56,794
24	మంథని	దుద్దిళ్ల శ్రీధర్‌బాబు	పుట్టమధు		1,03,822	31,380
25	పెద్దపల్లె	విజయరమణారావు	దాసరి మనోహర్		1,18,888	55,108
26	కరీంనగర్	గంగుల కమలాకర్	బండిసంజయ్		90,438	3,169
27	చొప్పదండి (ఎస్సీ)	మేడిపల్లి సత్యం	సుంకెరవిశంకర్		90,395	37,439
28	వేములవాడ	ఆదిశ్రీనివాస్	లక్ష్మీనర్సింహారావు		71,451	14,581
29	సిరిసిల్లా	కేటీఆర్	కేకే మహేందర్‌రెడ్డి		89,244	29,687
30	మానకొండూరు	కే.సత్యనారాయణ	రసమయిబాలకిషన్		96,773	32,365
31	హుజురాబాద్	పాడికౌశిక్‌రెడ్డి	ఈటెల రాజేందర్		80,333	16,873
32	హుస్నాబాద్	పొన్నంప్రభాకర్	ఒడితెల సతీష్‌బాబు		1,00,955	19,344
33	సిద్దిపేట	టి.హరీశ్‌రావు	పూజల హరికృష్ణ		1,04,109	81,620
34	మెదక్	మైనంపల్లి రోహిత్‌రావు	పద్మాదేవేందర్‌రెడ్డి		87,126	10,157
35	నారాయణఖేడ్	పట్లోళ్ల సంజీవరెడ్డి	మహారెడ్డి భూపాల్‌రెడ్డి		90,281	5,766
36	ఆందోల్ (ఎస్సీ)	దామోదర రాజనర్సింహ	చంటి క్రాంతి		1,14,147	28,193
37	నర్సాపూర్	వి.సునీతారెడ్డి	ఆవుల రాజిరెడ్డి		88,410	8,855
38	జహీరాబాద్ ఎస్సీ	కె.మాణిక్‌రావు	ఏ.చంద్రశేఖర్		96,913	13,310
39	సంగారెడ్డి	చింత ప్రభాకర్	జయప్రకాశ్‌రెడ్డి		82,614	9,297
40	పటాన్‌చెరు	గూడెం మహిపాల్‌రెడ్డి	కాటా శ్రీనివాస్		1,05,387	7,091
41	దుబ్బాక	కొత్త ప్రభాకర్‌రెడ్డి	రఘునందన్‌రావు		97,451	53,707
42	గజ్వేల్	కేసీఆర్	ఈటెల రాజేందర్		1,11,244	45,283
43	మేడ్చెల్	మల్లారెడ్డి	వజ్రేష్ యాదవ్	6,37,838	1,86,017	33,419
44	మల్కాజిగిరి	మర్రి రాజశేఖర్‌రెడ్డి	మైనంపల్లి హన్మంతరావు	4,88,807	1,25,049	49,530
45	కుత్బుల్లాపూర్	కేపీ వివేకానంద	కూన శ్రీశైలం గౌడ్	6,99,042	1,87,999	85,576
46	కూకట్‌పల్లి	మాధవరం కృష్ణారావు	బండి రమేష్	4,64,807	1,35,635	70,387
47	ఉప్పల్	బండారి లక్ష్మారెడ్డి	ఎం.పరమేశ్వర్‌రెడ్డి	5,29,396		49,030
48	ఇబ్రహీంపట్నం	మల్‌రెడ్డి రంగారెడ్డి	మంచిరెడ్డి కిషన్‌రెడ్డి	2,45,459	1,25,819	40,145
49	ఎల్‌బీ నగర్	డి.సుధీర్‌రెడ్డి	సామ రంగారెడ్డి		1,11,380	22,305
50	మహేశ్వరం	సబిత ఇంద్రారెడ్డి	శ్రీరాములు	3,02,762	99,391	26,158
51	రాజేంద్రనగర్	ప్రకాశ్‌గౌడ్	కోకల శ్రీనివాస్‌రెడ్డి	3,24,917	1,21,283	32,305
52	శేర్‌లింగంపల్లి	ఆరెకపూడి గాంధీ	జగదీశ్వర్‌గౌడ్	3,57,074	1,56,577	46,647
53	చేవెళ్ల (ఎస్సీ)	కాలే యాదయ్య	భీం భరత్	1,94,343	75,483	502
54	పరిగి	రామ్మోహన్‌రెడ్డి	మహేశ్‌రెడ్డి	2,01,468	98,536	24,022
55	వికారాబాద్ (ఎస్సీ)	ప్రసాద్‌కుమార్	మెతుకు ఆనంద్	1,74,296	86,478	12,672
56	తాండూర్	మనోహర్‌రెడ్డి	పైలెట్ రోహిత్‌రెడ్డి	1,73,754	84,662	6,543
57	ముషీరాబాద్	ముఠాగోపాల్	అంజన్‌కుమార్ యాదవ్	1,53,252	75,207	37,797
58	మలక్‌పేట్	అహ్మద్ బిన్ అబ్దుల్ బలాలా		6,37,838	1,86,017	33,419
59	అంబర్‌పేట్	కాలేరు వెంకటేశ్	కృష్ణయాదవ్	1,45,171	74,416	24,537
60	ఖైరతాబాద్	దానం నాగేందర్	విజయారెడ్డి	1,53,730	67,368	22,104
61	జూబ్లీహిల్స్	మాగంటి గోపీనాథ్	మహమ్మద్ అజారుద్దీన్		80328	17,300
62	సనత్‌నగర్	తలసాని శ్రీనివాస్‌యాదవ్	మర్రి శశిధర్‌రెడ్డి	1,28,263	72,557	41,827
63	నాంపల్లి	మహ్మద్ మజీద్ హుస్సేన్		4,88,807	1,25,049	49,530
64	కార్వాన్	కౌసర్ మొహిద్దీన్	అమర్‌సింగ్	1,75,865	83,388	83,388
65	గోషామహల్	రాజాసింగ్		5,29,396		49,030
66	చార్మినార్	మిర్ జుల్ఫికర్ అలీ	మేఘారాణి అగర్వాల్	226117	89451	67025
67	చంద్రాయన్‌గుట్ట	అక్బరుద్దీన్ ఓవైసీ	సీతారామిరెడ్డి	1,53,771	99776	81663
68	యాకుత్‌పుర	జాఫర్ హుస్సేన్		316666	36174	2130
69	బహదూర్‌పుర	మహ్మద్ ముబీన్	ఇనాయత్ అలీ	1,42,446	89,451	67,025
70	సికింద్రాబాద్	పద్మారావు		2,62,517	78,223	45,240
71	సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)	లాస్య నందిత		1,24,064	58 911	17,164
72	కొడంగల్	రేవంత్‌రెడ్డి	నరేందర్‌రెడ్డి	1,93,940	1,07,429	32,532
73	నారాయణపేట్	పర్ణికారెడ్డి	రాజేందర్ రెడ్డి	1,81,708	84,005	7,950
74	మహబూబ్‌నగర్	శ్రీనివాస్ రెడ్డి	లక్ష్మారెడ్డి	178,069	87,227	18,738
75	జడ్చర్ల	అనిరుధ్‌రెడ్డి	లక్ష్మారెడ్డి	1,79,652	89,826	18,000
76	దేవరకద్ర	మధుసూదన్‌రెడ్డి	వెంకటేశ్వర్‌రెడ్డి	194,543	97,271	500
77	మక్తల్ (కాంగ్రెస్)	శ్రీహరి	చిట్టెం రామ్మోహన్‌రెడ్డి	178,069	74,914	17,525
78	వనపర్తి	మేఘారెడ్డి	నిరంజన్‌రెడ్డి	2,10,739	1,05,459	24,200
79	గద్వాల్	కృష్ణమోహన్‌రెడ్డి	సరిత	2,13,283	93,720	7,631
80	అలంపూర్ (ఎస్సీ)	విజయుడు	సంపత్ కుమార్	1,96,307	1,06,660	27,173
81	నాగర్‌కర్నూల్	రాజేష్ రెడ్డి	మర్రి జనార్దన్‌రెడ్డి	1,83,098	86,479	5431
82	అచ్చంపేట్ (ఎస్సీ)	వంశీకృష్ణ	బాలరాజ్	1,93,765	1,15,337	49,676
83	కల్వకుర్తి	కసిరెడ్డి నారాయణరెడ్డి	తల్లోజు ఆచారి	2,01,285	75,508	5,089
84	షాద్‌నగర్	వీర్లపల్లి శంకర్	అంజయ్యయాదవ్	1,94,017	76,947	6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జయవీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ : 45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)

అభ్యర్థి :బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌నగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)

అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)

అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)

అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)

అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)

అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)

అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం

అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)

అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి

అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)

అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)

అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్

అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల

అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ

అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు

అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)

అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి

అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)

అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)

అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)

అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం

అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు

అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)

అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)

అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)

అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475

117. కొత్తగూడెం


అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)

అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)

అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి


(ఫైల్)

ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృథా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్‌పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలాగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళు ,, భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.